# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 195 | శుక్రవారం 11-07-2025 | పేజీలు : 12 | వెల-3




# కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ రెడీ

బడి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుభ్రమైన, ఆరోగ్యకర వాతావరణంలో వండించాలనే ఉద్దేశంతో కడపలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ నిర్మించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

0ంత గత ఏడాది ఆ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి వెళ్లినప్పుడు జిల్లా కలెక్టర్ స్మార్ట్ కిచెన్ ఆలోచన చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన ఎక్స్ వేదికగా వీడియో పోస్టు చేశారు. స్మార్ట్ కిచెన్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులను అందించినట్లు తెలిపారు. ఇప్పుడు అక్కడి నుంచే 12 పాఠశాలలకు ఆహారం సిద్ధమవుతోందని, పోషక విలువలతో, రుచికరమైన ఆహారాన్ని వండి వార్చే కుక్స్, సహాయకులను నియమించారని చెప్పారు. ఈ కిచెన్ కచ్చితంగా అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. కడపలో స్మార్ట్ సెంట్రల్ కిచెన్ నిర్మాణాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను ఆయన ఎక్స్ వేదికగా పవన్ అభినందించారు. అలాగే, సీఎం చంద్రబాబు మార్గదర్శకంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కటి ఫలితాలిస్తాయని కొనియాడారు.

## పవన్ సొంత నిధులతో నిర్మాణం
## లోకేశ్ సంస్కరణలకు కచ్చితమైన ఫలితాలంటూ ట్వీట్



# ఉపాధ్యాయుడిగా మారిన సీఎం చంద్రబాబు

పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేశ్

చంద్రబాబు పాదాలకు నమస్కరించిన లోకేశ్

చంద్రబాబుతో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి

పాఠాలు చెప్పిన సీఎం చంద్రబాబు..

విద్యార్థిగా మారి శ్రద్ధగా విన్న మంత్రి లోకేశ్

పాఠశాలల్లో మార్పులు తీసుకు వచ్చారంటూ మంత్రి లోకేశ్‌ను ప్రశంసించిన సీఎం చంద్రబాబు

# పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..

## ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం



రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటే బ ృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో

పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను స్వీకరించిన మంత్రి నారా లోకేశ్

విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతామని ప్రకటన

అమ్మ పేరుతో మొక్క నాటాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందన

కొత్తచెరువులో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో వెల్లడి

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని హామీ

# రైతు ద్రోహి జగన్: మంత్రి సవిత




ఐదేళ్ల పాలనలో రైతులను గాలికి వదిలేసిన జగన్ రైతు ద్రోహి అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు, భూ చట్టం, నాసిరకం విత్తనాల పంపిణీ, నాసిరకం ఎరువులతో రైతులను జగన్ మోసగించారని అన్నారు. సీఎం చంద్రబాబు తోతాపురి మామిడికి

కిలో రూ.4 చొప్పున మద్దతు ధర ప్రకటించి, రూ.260 కోట్లు విడుదల చేశారని, త్వరలో వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.

## జగన్ మీడియాను బహిష్కరించాలి: టీజీ భరత్

కర్నూలు బ్యూరో అర్బన్,జూలై 10



మహిళలపై వైసీపీ నాయకులు కించపరి చేలా మాట్లాడుతున్నా.. వారి మాటలను సమర్థించేలా జగన్ పత్రిక, టీవీ చానెల్‌లో కథనాలు రావడం బాధాకరమని, ఆ మీడియాను ప్రజలు బహిష్కరించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు నగరంలోని 13 డివిజన్‌లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యావేత్త చుక్కా రామయ్యకు సత్కారం



పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు

# పీ-4 అమలుకు కీలక ప్రణాళికలు



# మయన్మార్‌లో చిక్కుకున్న యువత.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ఏజెంట్

మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న 8 మంది యువకులు

విదేశాంగశాఖతో మాట్లాడిన పవన్ కల్యాణ్



ఉద్యోగాల ఆశతో విదేశాలకు వెళ్లి మానవ అక్రమ రవాణా ముఠాల చేతిలో చిక్కుకున్న తమ బిడ్డలను రక్షించాలంటూ ఓ తల్లి పెట్టిన కన్నీళ్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించారు. బాధితులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, తక్షణ చర్యలకు మార్గం సుగమం చేశారు. విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ పవన్ కల్యాణ్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన సీఎం చంద్రబాబు

శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోపాటు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు ముఖాముఖి నిర్వహించారు. తొలుత జిల్లాలో కొత్త చెరువులోని జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదాలకు మంత్రి నారా లోకేష్ నమస్కరించారు. అనంతరం తన నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి. మాధవితోపాటు వారు సీఎం చంద్రబాబు పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం పొందారు. ఆ తర్వాత తల్లల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా కళాశాలలో ఏర్పాటు చేసిన చిత్రాలను సీఎం పరిశీలించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం మధ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

**చంద్రబాబుతో విద్యార్థులు ఇష్టాగోష్టి** ముందుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల.. ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం హాజరు తదితర అంశాలతో కూడిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పి. రిహాన్ బాషా, పి. జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను ఆయన పరిశీలించారు. వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులతో సైతం మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్‌కు గైర్హాజరైన విద్యార్థులకు సంబంధించి తల్లిదండ్రులకు ఆగష్టు నుంచి మెసేజ్ రూపంలో తెలియజేస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ తెలిపారు.

**ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు చెప్పిన చంద్రబాబు..** పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి బి సెక్షన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు 'వనరులు' అనే సబ్జెక్ట్‌పై క్లాస్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముందు బెంచీలో కూర్చొని వారు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. మానవ వనరులు అంటే ఏమిటి, సహజ వనరులు, పునరుత్పాదక వనరులు, పునరుత్పాదకం కాని వనరులపై విద్యార్థులకు ముఖ్యమంత్రి పాఠాన్ని బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి.. వారి నుంచి సమాధానాలు రాబట్టారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని వారికి దిశానిర్దేశం చేశారు.

**మంత్రి లోకేష్ ను ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

భవిష్యత్‌లో విద్యార్థులు ఏం కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగి తెలుసుకున్నారు. పోలీస్, డాక్టర్, ఐఏఎస్, క్రికెట్ ప్లేయర్లు కావాలనుకునే వారు చేతులు పైకి ఎత్తాలని సూచించారు. వారంతా తమ లక్ష్యాన్ని చేతులుపైకి ఎత్తి చెప్పారు. విద్యార్థులకు ఆశయం ఉండాలని.. ఆశయ సాధన కోసం ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని మార్గదర్శనం చేశారు. అందరికీ గుడ్ లక్.. ఆల్ ది బెస్ట్ చెప్పారు. రాజకీయ నాయకులు కావాలనుకునే వారు చేతులు ఎత్తాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అడగగా.. ఎవరూ చేయిపైకి ఎత్తలేదంటూ నవ్వులు పూయించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. నారా లోకేష్ బాగా చదువుకున్నారు. మంత్రి అయ్యారు. తల్లికి వందనం అమలు చేశారా? లేదా?.. పాఠశాలల్లో మార్పులు తీసుకు వచ్చారంటూ ఆయనను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. మార్కులపై ఆరా తీశారు.

## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..

## ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం

స్ఫూర్తి పొంది, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి లోకేశ్ "మెగా పీటీఎం-2.0" (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ గారు సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. ఒక్క విద్యాశాఖ ద్వారానే ఆ కోటి మొక్కలు నాటి చూపిస్తాం" అని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ తెలిపారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటలు, పాటలు, యోగా వంటి వాటిలో కూడా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రుల తర్వాత అంతటి ఉన్నత స్థానం వారిదేనని కొనియాడారు. పాఠశాలల్లో ఎలాంటి రాజకీయాలకు తావులేదని, విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## విద్యావేత్త చుక్కా రామయ్యకు సత్కారం

గురుపౌర్ణమి సందర్భంగా ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య(99)ను పలువురు ప్రముఖులు కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కొంతకాలంగా వయసురీత్యా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చుక్కా రామయ్య మంచానికే పరిమితమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి, ఎమెస్కో విజయకుమార్ తదితరులు చుక్కా రామయ్యను గురువారం విద్యానగర్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించడంతో పాటు పూలమాల, శాలువాతో సత్కరించి, ఆశీస్సులు తీసుకున్నారు. విద్యారంగానికి రామయ్య అందించిన సేవలను ఈ సందర్భంగా వారంతా ప్రస్తావిస్తూ కొనియాడారు. తనను పరామర్శించడానికి వచ్చిన ప్రఖ్యాత సామాజికవేత్త ఆచార్య హరగోపాల్, వనమాల దంపతులను చూసి రామయ్య భావోద్వేగానికి లోనయ్యారు. సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ వాట్సాప్ వీడియోకాల్ ద్వారా చుక్కా రామయ్యకు గురుపౌర?మి శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం ఫౌండేషన్ రవీందర్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డితో పాటు వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు రామయ్యకు పాదాలకు నమస్కరించి ఆశీస్సులు అందుకున్నారు. తాను మాట్లాడలేని స్థితిలోనూ వారందరినీ చూసి సంజ్ఞలద్వారా రామయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి. సిఐటియు డిమాండ్







**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 9పల్లె వెలుగు**

దేశం,రాష్ట్రంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో వైఫల్యం చెంది మాట మారుస్తూ,పేద ప్రజలపై పన్నుల భారం వేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిఐటియు డిమాండ్ చేసింది కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు కార్మికులు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని ఈ సంవత్సరం ఏప్రిల్ అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపు దాల్చడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు పనిగంటలు 10 గంటలనుండి మరియు 12 గంటలకు మార్చి వెట్టిచాకిరి చేయించుకోవాలని ప్రభుత్వాలు చూస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లను గవర్నమెంట్ ఉద్యోగులని తప్పుడు సమాచారం ఇస్తూ సంక్షేమ పథకాలు ఇవ్వకుండా తుంగలో తొక్కిందని సమాన వేతనాల, సిక్కు లీవ్,కారుణ్య నియామకాలు జరపాలి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలి, పెండింగ్లో ఉన్న మూడు డీఏలను ప్రభుత్వకాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈపీఎఫ్ రద్దు చేస్తూ జిపిఎఫ్ అమలు చేయాలని విద్యుత్ శాఖను ప్రైవేట్ కరణకు రద్దు చేస్తూ అదానీ స్మార్ట్ మీటర్ విధానాన్ని అమలు చేస్తూ ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తుందని, పాత మీటర్లు ఉన్న వాటితోనే పని చేర్పించాలని అధిక భారాలను ప్రజల పైన వేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని సిఐటియు డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వినతిపత్రం సమర్పించారు అనంతరం భారీ ర్యాలీతో సంత మార్కెట్ టీబి రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల సెంటర్ చేరుకొని మానవహారంగా ఏర్పడి నినాదాలు పట్టణ కార్యదర్శి రమేష్ బాబు పట్టణ అధ్యక్షులు వెంకటయ్య మరియు తాళ్ల శ్రీనివాసులు యూటీఎఫ్ జిల్లా నాయకులు ఫక్రుద్దీన్ స్కీం వర్కర్ల నాయకులు మున్సిపల్ కార్మికులు వెంకటయ్య ప్రతాపు సాల్మన్ ఓబులేసు శివ శ్రీరాముడు జయరాముడు శీను సుధాకర్ రాజ్యలక్ష్మి జయలక్ష్మి సావిత్రి సువర?మ్మ శివయ్య అంగన్వాడీ టీచర్లు ఆయాలు రాజ్యలక్ష్మి సిహెచ్ గాంధీ సుధామణి నరసమ్మ భారతి భారీగా కార్మికులు పాల్గొన్నారు.

## మయన్మార్‌లో చిక్కుకున్న యువత..

## రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయిన తన ఇద్దరు కుమారులతో పాటు మరో ఆరుగురు యువకులు మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ఎలాగైనా కాపాడాలని ఆమె కన్నీటితో వేడుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులతో మాట్లాడారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న 8 మంది తెలుగు యువకుల దుస్థితిని వారికి వివరించి, వారిని రక్షించాలని కోరారు. పవన్ చొరవపై కేంద్ర విదేశాంగ శాఖ సానుకూలంగా స్పందించింది. బాధితులను వీలైనంత త్వరగా గుర్తించి, సురక్షితంగా భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చింది.

## పీ-4 అమలుకు కీలక ప్రణాళికలు

### టాప్-200 మార్గదర్శకులతో త్వరలో సీఎం భేటీ

పేదరికం నిర్మూలనకు ప్రతిపాదించిన పీ-4 కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు గురువారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శకులుగా ఉండేందుకు 18,332 మంది ముందుకొచ్చారు. వీరిద్వారా 1,84,134 బంగారు కుటుంబాలకు చేయూత లభిస్తోంది. ఈమేరకు మార్గదర్శకులుగా ఉండేవారిని ప్రోత్సహించడానికి గాను వారితో చంద్రబాబు స్వయంగా సమావేశం కానున్నారు.

## సీజనల్ వ్యాధులపై కమాండ్ కంట్రోల్ రూమ్

- 9154970454 నంబరుతో కలెక్టరేట్‌లో ఏర్పాటు
- విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు
- ప్రభావవంతంగా ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జులై 10 పల్లె వెలుగు** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని, 9154970454 నంబరుతో కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మలేరియా, డెంగీ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఓవర్‌హెడ్ ట్యాంకుల క్లీనింగ్ అండ్ క్లోరినేషన్, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఇంటింటి ఫీవర్ సర్వే తదితరాలపై క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశామని, ముందు జాగ్రత్త చర్యలకు మార్గనిర్దేశం చేసినట్లు వివరించారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాల నివారణ, నియంత్రణపై వివిధ శాఖల అధికారుల మధ్య పటిష్ట సమన్వయం, సమాచార మార్పిడి, తక్షణ స్పందనకు వీలుగా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు చేరిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి ప్రత్యేక బ ృందాలకు అందించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రజలతో పాటు అధికారులు, సిబ్బంది ఎవరైనా సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చని, సరైన సమాచారాన్ని అందించి వ్యాధుల కట్టడిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులకు సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి విశ్వకర్మ పై దాడిఅమానుషం': రామాచారి విశ్వకర్మ



**ఆళ్లగడ్డప్రతినిధి జులై 10 పల్లె వెలుగు**

స్థానిక విశ్వరూప నగర్ రామాచారి విశ్వకర్మ వారి, నివాసంలో మీడియాతో ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి విశ్వకర్మ పై పురుషోత్తం పట్నం గ్రామ వాసులు చేసిన దాడిని పూర్తిగా ఖండిస్తున్నాం కోర్టు తీర్పును అనుసరిస్తూ స్వామివారి భూములను కాపాడడానికి రమాదేవి విశ్వకర్మ విధి నిర్వహణలో భాగంగా ఆ భూములను ఆక్రమించుకున్న వారిని ఆపడానికి వెళ్లిన రమాదేవి విశ్వకర్మ మరియు వారి సిబ్బంది మీద దాడి చేయగా ఈవో గారు స్ప ృహతప్పి పడిపోయారు ఇలాంటి సంఘటన వలన అరాచక శక్తులు బలపడి కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ధర్మం మరింత క ృంగిపోయే పరిస్థితులు నెలకొంటాయి ఇటువంటి దురద ృష్టకరమైన సంఘటనలు పునరావ ృతం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యక్తిత్వం కలిగిన ప్రతి వ్యక్తి ఖండించాలని చట్ట ప్రకారం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలే గాని కొట్లాటలు, దాడులకు దిగడం సమంజసం కాదు. అందులోనూ విధినిర్వహణలో నిజాయితీగా వ్యవహరించే మహిళల అధికారులపై ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటు ఉద్యోగస్తులకే రక్షణ కరువైతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి. ఇలాంటి సంఘటన ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, నిందితులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు

## పరిశ్రమలను ప్రమాదరహితంగా నిర్వహించేందుకు నిబంధనల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .



**భీమవరం చీఫ్ బ్యూరో జులై 9 పల్లె వెలుగు** బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా క్రైసిస్ గ్రూప్ సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశంను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర కెమికల్స్ కలిగిన పరిశ్రమలు మూడు ఉన్నాయని వాటిలో తణుకు ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్, తణుకు జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ నిర్వహణలో ఉన్నాయని, భీమవరం డెల్టా పేపర్ మిల్స్ లిమిటెడ్ మూసి వేయబడిందన్నారు. అలాగే 34 పరిశ్రమలు సాధారణ ప్రమాదాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. వీటిలో అమోనియం కెమికల్స్ ఫ్యాక్టరీ ప్రాంతం నుండి 1.5 కిలోమీటర్ల పరిధి దాటి విస్తరిస్తే జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులైన వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, రెవిన్యూ, పోలీస్ తదితర వర్గాలను వినియోగించి ప్రమాదాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ విధమైన ప్రమాదాలు సంభవించలేదని, భవిష్యత్తులో కూడా పరిశ్రమల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాద రహిత జిల్లాగా ఉండేలా అధికారులు క ృషి చేయాలి అన్నారు. జిల్లాలో ఉన్న 54 ప్రమాదకర పరిశ్రమలలో జిల్లాస్థాయి కమిటీ 43 పరిశ్రమలను తనిఖీ చేసి ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను రూపొందించడం జరిగిందన్నారు. మిగతా 6 యూనిట్లు కూడా వెంటనే పరిశీలించి ఆన్ సైట్ ఎమర్జెన్సీట్లను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా ఐదు పరిశ్రమలు పనిచేయడం లేదన్నారు. తనిఖీల్లో 43 పరిశ్రమల్లో గుర్తించిన లోపాలను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు, వాటిలో కొన్ని ఫ్యాక్టరీల యజమాన్యం లోపాలను సరిచేసి నివేదికను అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన పరిశ్రమలు వెంటనే నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రమాదకరమైన పరిశ్రమల్లో మాక్ డ్రిల్ ను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఫ్యాక్టరీలలో ప్రమాదాలను నివారించేందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసేలా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులతో ఒక కమిటీని నియమించడం జరిగిందన్నారు. భారీ ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎదుర్కొనేందుకు పరిశ్రమల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలలో ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ ఆర్ డి ఎఫ్ బ ృందాలు విస్త ృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పరిశ్రమల లోపల రక్షణ చర్యల ప్రణాళిక తో పాటు, పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో తీసుకోవలసిన రక్షణ చర్యల ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కె.వెంకటేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ జి.గీతా బాయ్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, , భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రామక ృష?, సిఐటియు జనరల్ సెక్రటరీ కె.రాజా రామ్మోహన్ రాయ్, ఆంధ్ర షుగర్స్, జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ జగదీష్ మెరెయిన్స్, తదితర వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతర పత్రిక ఆవిష్కరణ

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు జూలై 10 కుప్పం:** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కుసూరు గ్రామం వద్ద పెరిపల్లం శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడి క ృతిక జాతర, కావడి చెల్లింపులు ప్రచార గోడ పత్రిక లు ఆవిష్కరణ చేసిన ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, కనకరాజు,దేవేంద్ర మునిరత్నం, సుందర్, నాగవేలు, తిమ్మప్ప, వెంకటాచలం తదితరులు ఆవిష్కరించారు.

## కుప్పం నర్సింగ్ కళాశాలలో కోడింగ్ కోర్స్




**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూలై 10 కుప్పం** : కుప్పం నర్సింగ్ కళాశాలలో నూతనంగా కోడింగ్ కోర్స్ ను భరత్ ఆంటోనీ అందజేశారు. కోర్స్ ప్రయోజనాల గురించి వివరించారు. మెడికల్ కోడింగ్ కోర్సు గురించి విద్యార్థులకు పూర్తి వివరాలు అందించి అవగాహన కల్పించారు. థర్మైట్ ఎడ్యుకేషన్ కార్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మెడికల్ కోడింగ్ కోర్సును ప్రారంభించారు. ఈ మెడికల్ కోడింగ్ కోర్స్ కంపెనీ అధికారి భరత్ ఆంటోని, వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ విమల పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం శక్తి యాప్.





## విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించిన శక్తి టీం పోలీసులు

**మహానంది జూలై 10 పల్లె వెలుగు:-** మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ రూపొందించిందని,శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే అత్యవసర సమయంలో సహాయం పొందవచ్చని నంద్యాల శక్తి టీం పోలీసులు వెంకటేశ్వర్లు,ప్రసాద్,రఫీ పేర్కొన్నారు.గురువారం మహానంది మండలం తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్,బుక్కాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నంద్యాల ఏఎస్పి మందా జావలి ఆదేశాల మేరకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో మహిళలకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కు కనెక్ట్ అవుతుందన్నారు.అత్యవసర సమయాల్లో, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మొబైల్‌ను 5సార్లు షేక్ చేస్తే కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందని చెప్పారు.అలర్ట్ వచ్చిన ఐదు నిమిషాల్లో పోలీసులు అక్కడకు చేరుకుని బాధిత మహిళకు సహాయం చేస్తారని తెలిపారు.అలాగే యువత మత్తు పదార్థాలకు బానిసలు అవకుండా ఉండాలన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.ఆపద సమయాల్లో మహిళలకు అత్యంత అవసరమైన నెంబర్లు 100,112,7993485111 లను సంప్రదించాలన్నారు.సైబర్ నేరానికి గురైనప్పుడు 1930 నెంబర్ కు సమాచారం ఇవ్వడం ద్వారా,తగిన సలహాలు సూచనలతో నేరాలపై అవగాహన పొంది వీటిపై కేసు నమోదు చేయవచ్చునని సూచించారు. మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ల ద్వారా తగిన సహాయ సహకారాన్ని పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణరావు,విద్యా కమిటీ చైర్మన్ ప్రభురాజు ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 10:** విద్యార్థుల భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పని చేస్తూ ఉందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సూచనతో బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్య తోనే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చునని అన్నారు. అందుకు అనుగుణంగానే మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. నాణ్యమైన విద్య యూనిఫాం పుస్తకాలు సన్న బియ్యంతో రోజుకో మేనుతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారు అనే విషయంపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో ప్రోగ్రెస్ రిపోర్టులు సైతం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్లకు సీట్లు లేవని చెప్పే రోజులు వస్తాయని అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యా శాఖ మంత్రి లోకేష్ చర్యలు తీసు కొన్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల చేత సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడించారు. ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన నీలకంఠం సురేష్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు ఎంపీడీవో రామక ృష?వేని తాసిల్దార్ పద్మావతమ్మ తదితరులు ఎమ్మెల్యే గుండా రాజశేఖర్ రెడ్డిని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థిని విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్ తో పాటు మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అక్బర్, సర్పంచ్ సంధ్య తోపాటు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా మౌలాలి స్వామి జియారత్ వేడుకలు..





## -అశేష సంఖ్యలో తరలివచ్చిన జనం..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జార్తుల వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు.కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, ఆధ్వర్యంలో మౌలాలి స్వామికి ప్రత్యేక ఫాతెహాలు, గంధాన్ని సమర్పించారు.మొహరం పండుగ ముగిసిన మూడు రోజులకు మౌలాలి స్వామి జార్తులు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ వస్తుంది. పీర్ల చావిడ్లను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. బుధవారం రాత్రి మౌలాలి స్వామి అగ్ని ప్రవేశానికి, అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని, ఎంతో కన్నులవిందుగా ఈ వేడుకలు నిర్వహించారు. పీర్ల చావిడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మౌలాలి స్వామి పీరుకు దట్టీలు, పూల సూచికలు,

హస్తాలు, గొడుగులు, ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి నుండి ఉదయం వరకు స్థానికులే కాక కర్నూలు, నంద్యాల వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి పూల సూచికలు, కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.గురువారం మౌలాలి స్వామి పీరు ఊరేగింపు సందర్భంగా భక్తులు వేలాది సంఖ్యలో, తరలిరావడంతో గ్రామం కిటకిటలాడింది. ప్రజలందరూ కులమతాల కతీతంగా మౌలాలి స్వామి పీరు దగ్గరికి వెళ్లి బొరుగులు, చక్కెర, టెంకాయలు సమర్పించిమొక్కులు తీర్చుకున్నారు. బాజాలు, తప్పెట్ల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. మౌలాలి స్వామి పీరు ఊరేగింపులో వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి

ఆధ్వర్యంలో మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి, పోలీస్ సిబ్బందిక బందోబస్తు నిర్వహించారు.

# అంజుమన్ కు దరాఖాస్తు చేసుకున్న ముస్లీం మైనార్టీ విధ్యార్థులకు ఆదివారం 13.7.25 ఆదివారం స్కాలర్షిప్పులు పంపిణి.



**పల్లె వెలుగు నంద్యాల.** ముస్లిం మైనార్టీ విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరాఖాస్తు చేసుకున్న ఈ సంవత్సరం పదవతరగతి ఉత్తీర్ణులైన పేద ముస్లిం విద్యార్థిని, విద్యార్థులకు 13.07.2025, ఆదివారం ఉదయం 9.00గం కు అంజుమన్ షాది ఖానాలో ఒక్కొక్కరికి రూ 3,000/- పంపిణి చేయనున్నట్లు నంద్యాల అంజుమన్ సంస్థ అధ్యక్షుడు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. విద్యార్థులు నంద్యాల పట్టణ మున్సిపల్ పరిధిలో నివసించే ముస్లిం మైనార్టీ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుంటు జూలై 13 , అంజుమన్ షాది ఖానా లో హాజరై స్కాలర్షిప్ స్వీకరించవలసిందిగా కోరుతున్నట్టు ఎన్.ఏ.ఖుద్దూస్ తెలిపారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ





## పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
## విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి
## జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి
## జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివ ృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక ద ృష్టి పెట్టారన్నారు.. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగే విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం క ృషి చేయాలన్నారు.. తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఆ కష్టాన్ని గుర్తుంచుకుని, బాగా చదివి, మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని వారికి ఆసరా గా నిలవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.. పదవ తరగతి మొదటి మెట్టు అని, ఇందులో మంచి మార్కులు సాధించి, అదే ప్రేరణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలో మంచి ప్రవర్తనతో మెలగాలని, బాగా చదువుకోవాలని, తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలని, ఇవన్నీ ఆచరిస్తే విలువ, గౌరవం పెరుగుతుందని హితవు పలికారు. పక్క వారితో పోల్చుకుని, తాను బాగా చదవలేమని న్యూనతా భావంతో ఉండొద్దని, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని కలెక్టర్ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు... కనీస నైపుణ్యాలను సాధించడం పై ద ృష్టి పెట్టాలని, చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.. తామంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్ళమే అని, తాను కూడా రెసిడెన్షియల్ స్కూల్ లో చదివానని కలెక్టర్ గుర్తు చేశారు..ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు..ఉపాధ్యాయుల బోధనతో, ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని స్ఫూర్తిగా పెట్టుకుని, పోటీ తత్వాన్ని పెంచుకుని, తమలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. పాఠశాలలో ఉన్న సమస్యలను ఒక నెల లోపు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలిస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?ఈరోజు ఎంతమంది హాజరు అయ్యారు?ఎన్ని సెక్షన్ లు ఉన్నాయి? ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారు అని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర?త ఖచ్చితంగా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ను ఆదేశించారు.. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశంలో కూర్చుని పరిశీలించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున , బీసీ సంక్షేమ గ ృహం సరిపోవడం లేదని అదనంగా మరో బీసీ సంక్షేమ వసతి గ ృహం కావాలని, నీటి సమస్యను పరిష్కరించాలని హెడ్ మాస్టర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు కలెక్టర్ ద ృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం వంట గదిని పరిశీలిస్తూ కోడి గుడ్లు నాణ్యతగా ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... 6 వ తరగతి చదువుతున్న మానస అనే అమ్మాయి 2 రోజుల క్రితం కొత్తగా హాస్టల్ జాయిన్ అయ్యాయని ఏడుస్తుంటే కలెక్టర్ ఆ అమ్మాయిని ఓదార్చి, చాక్లెట్ ఇచ్చి, బాగా చదువుకోవాలని, తల్లితండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు.. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివ ృద్ధి గురించి పాస్పోర్ట్ లో రికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు.. పూర్వపు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు కైవసం చేసుకున్న మేఘన, లావణ్య, తనిష్క 10 వ తరగతిలో ఏ విధంగా మార్కులు సాధించాలని, మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు.. పోలీస్ అధికారులు గంజాయి, డ్రగ్స్ వాడకం, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు... విద్యార్థుల తల్లిదండ్రులు మ్యూజికల్ చైర్స్,కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.. సమావేశంలో డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, జడ్పీటిసి సుంకన్న, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# ఐఐటి ,జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో పుస్తకాలను అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి.

**విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ విద్యాసంస్థలు.**

**పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా.?**

**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** గురువారంనాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ ఇందిరా కి వినతిపత్రాన్ని అందజేశారు. కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటి జేఈఈ మెయిన్స్ ,నీట్ పుస్తకాల పేర్లతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే విద్యాశాఖ అధికారులు గుర్తింపు రద్దు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా రఫీ,కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాలలో కరకర వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు, రాష్ట్ర కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు నాగరాజు, సోమశేఖర్, శీను, నవీన్, వెంకటేష్ మొదలైన వారు పాల్గొన్నారు.



# ఘనంగా ఆత్మీయ సమావేశం







**గురు పౌర్ణమి సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సన్మానం**

**విద్యావంతుడు ఎప్పటికీ బలవంతుడు**

**పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త**

**సైబర్ వలలో పడకండి**

**పిల్లలు భవిష్యత్తు రూపుదిద్దుతాం**

**మట్టిలోని మాణిక్యాలను వెలికి తీస్తం**

**డబ్బు సంపాదించడం గొప్ప కాదు....!**

**జ్ఞానాన్ని సంపాదించడమే గొప్ప...!**

హొళగుంద. పల్లె వెలుగు జులై 10 విద్యార్థులు తమ ఉజ్వల్ భవిష్యత కోసం బాగా చదువు కోవాలని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమాన్ని మండలంలోని గజ్జహల్లి గ్రామ పాఠశాలలో పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు శేషప్ప, అనిల్ స్వామి హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు ఎప్పటికీ బలవంతుడేనని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ వారధిగా నిర్వహించాలన్న లక్ష్యంతోని ప్రభుత్వం ఈ ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమాలు చేపడుతుందని, ఈ కార్యక్రమము ద్వారా సభలు, సదస్సు, చర్చలతో ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రుల మధ్య మంచి సమన్వయం ఏర్పడుతుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గజ్జహల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ ఈ ఓ ఈరన్న మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, తమ ఇళ్లల్లో పిల్లలకు గోర్లు పెరగకుండా చూడాలని, పిల్లల ఆరోగ్య విషయం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు అదేవిధంగా ప్రతి గురువారం పోలిక్ యాసిడ్, ఇరాన్ఫోలిక్ టాబ్లెట్లను పాఠశాల విద్యార్థులకు ఇస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లు ప్రతి సంవత్సరానికి రెండుసార్లు విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ టాబ్లెట్ ద్వారా పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండగ నీటిని వేడి చేసి తాగాలని, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్రం చేయరాదని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సంజీవరాజు మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ లో ఏవైనా ఏపీకే ఫైల్ లింకులు పంపిస్తే వాటిని ఓపెన్ చేయకూడదు, తెలియని వ్యక్తులకు ఓటిపి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. డ్రగ్స్ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది వెలోఫేర్ అసిస్టెంట్ హైమావతి మాట్లాడుతూ గతంలో ప్రైవేటు పాఠశాలలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగేవి ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నాయి అని అన్నారు. తమ పిల్లల పట్ల మంచి శ్రద్ధగా ఉండాలని, పిల్లలను గమనించాలని, క్రమశిక్షణ తల్లిదండ్రులని నేర్పించాలని, పెద్దలను గౌరవించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు కోసం గుంపులో గుంపులుగా సచివాలయాలకు వస్తుంటారు కానీ ఇలాంటి మంచి కార్యక్రమాలకి రాకుండా తమ తమ పనులకు వెళ్లిపోయారని ఆమె అన్నారు. ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం తమ పిల్లలు విద్యావంతులు కావడానికి ఎంతగానో కృషి చేస్తుంది. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలను పరిశుభ్రంగా ఉంచి, ప్రతిరోజు పాఠశాలకు పంపించండి అని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు మహేష్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం మీ పిల్లల భవిష్యత్తును రూపుదిద్ద బాధ్యత ఉపాధ్యాయులది, బంక మట్టితో కుండలు చేయాలన్నా నాలుగు దెబ్బలు పడితేనే కుండ ఆకృతి అవుతుంది. విద్యార్థులకు జ్ఞానవంతులు కావాలంటే ఉపాధ్యాయుడు దెబ్బలు అవసరం. డబ్బులు సంపాదించడం గొప్ప కాదు జ్ఞానాన్ని సంపాదించడమే గొప్ప అని అన్నారు. అనంతరం గురు పౌర?మి సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నరసింహారెడ్డికి పదవ తరగతి విద్యార్థినిలు సన్మానం నిర్వహించారు. పాఠశాలలు ఉపాధ్యాయులు సరిగా చదువు చెప్పడం లేదని తమ పిల్లలు ఆరో తరగతి చదువుతున్న అక్షరం ముక్క రాలేదని సిద్దప్ప అనే వ్యక్తి పదోన్నపాధ్యాయుని ఆరా తీశాడు. ముఖ్యంగా మన పాఠశాలకు 13 మంది ఉపాధ్యాయులు కావలసింది ప్రస్తుతం ఆరుగురు ఉపాధ్యాయులు మాత్రమే విధులలో ఉన్నట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయులు కొరత ఉన్నందున ఇలా జరిగి ఉంటుంది మరలా ఇలా జరగనివ్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు ఆట పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాగ్యమ్మ, రాధమ్మ, వైపస్ సర్పంచ్ దాసరి అశోక్, పంచాయతీ కార్యదర్శి రంగస్వామి, హాస్పిటల్ సిబ్బంది ఎం పి హెచ్ ఎస్ మెయిల్ ఆంజనేయులు, ఎం పి హెచ్ ఎస్ ఫిమేల్ చిట్టెమ్మ, ఏఎన్ఎం మీనాక్షి, ఆశ వర్కర్లు హనుమక్క, సునీత, పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథ్, లక్ష్మి, స్వాతి, నాగేంద్ర, ప్రవీణ్,రూప,మద్దిలేటి,ఆర్యభటు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు . మంత్రి ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల . పల్లె వెలుగు జులై 10:తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం చదువుల పండగ మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనతో నంద్యాల నియోజకవర్గంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న వెలుగ్నీ హాస్టల్ ఎదురుగా ఉన్న గర్ల్స్ హై స్కూల్ నందు గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రి శ్రీ నారా లోకేష్ ఆలోచించి కార్పొరేషన్ స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారన్న విషయమై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరించేందుకు ఈ ఆత్మీయ సమావేశంలో ప్రోగ్రెస్ రిపోర్టులు సైతం అందజేయడం జరుగుతుందన్నారు . ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యపడుతుందని ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిబద్ధత విద్యారంగ పురోగతికి మూలస్తంభమని పేర్కొన్నారు. బాల, బాలికల విద్యపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, పాఠశాలలో మరింత వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్ధిపై తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకున్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విడుదల చేసి పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టును అందించారు. ప్రతిభ ఘనపరిచిన విద్యార్థినిలకు బహుమ తులు, ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థినిలు , తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మా భూములు మాకివ్వండి. ఎల్ కె తండా రైతులు ఎండి ఎదుట మొర



**గిరిజన రైతులకు న్యాయం చేయండి. గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్.**

పల్లె వెలుగు నంద్యాల. విజయవాడలోని గ్రీన్ కో ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు ను కలిసి జిఐపిఎస్ నాయకులు ఎల్ కె తాండ గ్రామ రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజనుల భూముల్లో అక్రమంగా గ్రీన్ కో యాజమాన్యం సోలార్ లో భూములు కోల్పోయిన రైతులు ఎండి కమలాకర్ బాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గడివేముల మండలంలో సోలార్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కె తండా గ్రామంలో భూములు కోల్పోయిన రైతులతో కలిసి మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గురువారం విజయవాడ తాడేపల్లి లోని ఉన్న గ్రీన్ కో ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసి తమ గోడును విన్నవించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కె తండా గ్రామంలో 1972 లో గిరిజన రైతులకు మజర గ్రామమైన చనకపల్లె పాలిమేర సర్వే నంబర్ 795, 797, 802 సర్వేలో ప్రభుత్వం పట్టా మంజూరు చేశారు. వన్ బి అడంగల్ పట్టా పాస్ పుస్తకాలు అన్ని రైతుల పేరు మీదే ఉన్నాయని , అప్పటి నుండి గిరిజనుల తాత ముత్తాతల కాలం నుండి భూములను వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటూ ఆ భూమి మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. 2023 సంవత్సరంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు అప్పటి తాసిల్దార్ శ్రీనివాసులు గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వాళ్లకు అప్పగించడం జరిగింది. 2023 నుండి ఇప్పటిదాకా రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారి పైన దౌర్జన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతుల అనుమతి లేకుండా వారి పేర్ల మీద ఉన్న 25 ఎకరాల భూమిని గ్రీన్ కో కంపెనీ వాళ్ళు పేరుమీద మార్చుకున్నారు. జరిగిన అన్యాయం గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తే దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. పట్ట పాస్ బుక్కు వన్ %బి% అడంగల్ పరిగణలోకి తీసుకున్న హైకోర్టు గిరిజనుల భూమి మీద ఎలాంటి నిర్మాణాలు, కట్టడాలు, పనులు చేయొద్దని నిలుపుదల చేయాలంటూ హైకోర్టు స్టే ఆర్డర్ డబ్ల్యు పి నంబర్: 3018/2025. డబ్ల్యు పి నంబర్: 9712/2025 ఇచ్చి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా కోర్టు ఉత్తర్వులను లెక్కచేయకుండా ధిక్కరిస్తూ పోలీసులతో దిగి సోలార్ పనులు సాగిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులతో మాకు పని లేదంటూ సోలార్ యజమాన్యం, అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు. 8 మంది రైతులు 25 ఎకరాల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా వారి పేరిట ఆన్లైన్ ఎక్కించుకొని మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గిరిజన రైతులు మేనేజింగ్ డైరెక్టర్ ఎదుట మొరపెట్టుకుంటున్నారు. గిరిజన రైతులకు న్యాయం జరగకపోతే సోలార్ ప్రాజెక్ట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, యువజన అధ్యక్షులు హనుమంతు నాయక్, రైతులు బద్దు నాయక్, సామే నాయక్, జీవుల నాయక్, హిమీ బాయి, వెంకట రాముడు, స్వామి నాయక్ సీతమ్మ బాయి తదితరులు ఉన్నారు.




## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోరుతూ గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న బయపురెడ్డి సూర్య నరసింహ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు



రాజుపాలెం జులై 10 పల్లె వెలుగు రాజుపాలెం మండలం,చిన్న శెట్టి పల్లి గ్రామం వాస్తవ్యులు బయపురెడ్డి సూర్య నరసింహారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు జులై 10వ తేదీ గురువారం ఉదయం 5 గంఎలకులు పుష్పగిరి మహాక్షేత్రంలో పౌర?మి సందర్భంగా పుష్పగిరి కొండ చుట్టూ జరిగిన "గిరి ప్రదక్షిణ" కార్యక్రమానికి తమ వంతుగా ?1000/- ఇవ్వడమైనది.అలాగే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శ్రీ వరదరాజు రెడ్డి ఆరోగ్యం అతి త్వరగా మెరుగుపడాలని సంకల్పం కోరుతూ బయపురెడ్డి సూర్య నరసింహారెడ్డి మరియు కుటుంబ సభ్యులు గిరి ప్రదక్షిణ చేయడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్య,అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాము.

## గురు పౌర్ణమి సందర్భముగా అభాగ్యులకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి. జులై 10 . (పల్లె వెలుగు ):దేవరగట్టు దస్తగిరి సాహెబ్ ఆశీస్సులతో ఈ 157 సేవ కార్యక్రమం భాను స్పందన సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో గురు పౌర?మి సందర్భముగా సాయిబాబా గుడి బొమ్మల సత్రం దగ్గర అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగట్టు మాబు బాష , దనాల గంగరాజు ,వీరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రసాద్ శర్మ,దూదేకుల హుస్సేను, వీరికి నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు దనాల అఖిల్ హేమంత్, విజయ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జులై 10: బండి ఆత్మకూరు ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ వేణి గురువారం ఉదయం గ్రామాన్ని సందర్శించారు. సంత గేటు, తాసిల్దార్ కార్యాలయం తదితర ప్రాంతాలలో పర్యటించారు. హరిత రాయబారులు ప్రతిరోజు పొడి చెత్తను తీసుకొని వెళ్తున్నారా లేదా అన్న విషయాలపై ఆమె ఆరా తీశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వీపర్ పుల్లయ్య విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని అతనిపై చర్య తీసుకోవాలని పలువురు గ్రామస్తులు ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శి అక్బర్ ను ఆదేశించారు.

## గురుపౌర్ణమి వేడుకలు..

### సాయిబాబా ఆలయాల్లో భక్తుల సందడి



మండలంలో పలు గ్రామాలలో గురు పౌర?మి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు క్యూకట్టారు. సాయిబాబాను దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో సాయిబాబా ఆలయంలో గురుపౌర?మి వేడుకలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. భక్తులు పెద్దసంఖ్యలో సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గురువుకు సమాజంలో అత్యున్నత స్థానం ఇవ్వడం సంప్రదాయంలో భాగంగా వస్తున్నది. గురువును బ్రహ్మ, విష్?, మహేశ్వరునిగా పూజించడమనేది ఆనవాయితీ. అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి విజ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు. విద్యాబుద్ధులు నేర్పి వికాసం వైపు నడిపే మహోన్నత వ్యక్తి గురువు. ఆషాఢమాసంలో వచ్చే పౌర?మిని గురుపౌర?మిగా నిర్వహించడం ఆచారం. వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజల నమ్మకం. జగతిని జాగృతపరిచిన గురుదేవులను నేడు పూజించడం ఆనవాయితీ. ఇక గురుపౌర?మి సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. హొళగుందలో సాయిబాబా ఆలయంలో గురుపౌర?మి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా ఆలయాల్లో గురుపౌర?మి శోభ నెలకొన్నది.

## కాణిపాకం ఆలయంలో అపచారం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో తీవ్ర అపచారం చోటుచేసుకుంది. స్వామివారి అభిషేకం కోసం విక్రయిస్తున్న పాలు పాడైపోయి ఉండటంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు ఆలయ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే, దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రఖ్యాతి గాంచిన కాణిపాకం ఆలయానికి ప్రతిరోజూ వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. ఇక్కడి స్వయంభూ వినాయకుడికి అభిషేకం చేయడం ఎంతో పుణ్యప్రదంగా భక్తులు భావిస్తారు. అయితే, ఆలయంలో అభిషేకాల కోసం పాలను విక్రయిస్తున్న కాంట్రాక్టర్, పాడైపోయిన పాల ప్యాకెట్లను భక్తులకు అంటగడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. కొనుగోలు చేసిన పాలు పులిసిపోయి, వాసన వస్తుండటంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేసేదేమీ లేక కొందరు భక్తులు ఆ పాలతోనే స్వామివారికి అభిషేకం చేయాల్సి రావడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మహా అపచారమని, భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని వాపోయారు. ఈ విషయంపై కాంట్రాక్టర్ను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా ప్రవర్తించారని, ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా పట్టించుకోలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. లక్షలాది మంది విశ్వాసానికి కేంద్రమైన ఆలయంలో ఇలాంటి ఘటనలు జరగడం దారుణమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని

# విద్య భవిష్యత్తు ను నిర్ణయిస్తుంది.






## కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండబోతున్నాయి...

## రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్...

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ....విద్య భవిష్యత్తును నిర?యిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం 2.0 సందర్భంగా కర్నూలు టౌన్ మోడల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంత్రి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ... విద్య మన భవిష్యత్తుని నిర?యిస్తుందని, విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకునే కోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని వారికి ఇష్టం లేని విషయం లో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకొని పాఠశాలల్లో తమ పిల్లల చదువు , వ్యవహారం ఏ విధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని తద్వారా పిల్లల కు కావలసిన సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఉండాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం సరఫరా చేయిస్తున్నారని, స్కూల్ యూనిఫార్మ్స్ ,బ్యాగులు, పుస్తకాలు , షూస్ మొదలగునవి నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకొని అందిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఇదే స్కూల్లో తల్లికి వందనం కార్యక్రమం కింద 97% తల్లుల ఖాతాల్లో నగదు విజయవంతంగా జమ చేయడం జరిగిందని, మిగిలిన 3% సమస్యలు ఆధార్, ఖాతా సంబంధిత లోపాల వలన తలెత్తాయని, వాటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు ఈ సొమ్ము తల్లిదండ్రులు విద్యార్థుల కొరకే ఖర్చు చేయాలని వేరే విధంగా వాడుకో రాదని తల్లిదండ్రులను కోరారు. ఈ పాఠశాలలో గత సంవత్సరం దాదాపు 920 మంది విద్యార్థులు ఉండగా కూటమి ప్రభుత్వం చర్యల వలన ఈ సంవత్సరం దాదాపు 1150 మందికి చేరిందని ఇంకా అడ్మిషన్స్ కావాలని కోరుతున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు గట్టి పోటీని ఇచ్చేలాగా అభివ ృద్ధి చేస్తామని తెలియజేశారు. మా తండ్రి చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఈ పాఠశాలలో దాదాపు 22 గదులు, మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఆడిటోరియం నిర్మాణం చేయించారని తెలియజేశారు.ఈ సమావేశంలో పిల్లలు చేసిన న ృత్య రూపకం అందర్నీ ఆకర్షించింది.ఈ సందర్భంగా మంత్రి టైక్వాండో పోటీలో మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం మరియు సమాజం పై బాధ్యత వహించడానికి గాను మొక్కలను పంపిణీ చేసి వారు ఇంటిదగ్గర మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను వారికి అప్పగించారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ మౌనిక రెడ్డి ఎంఈఓ లు సునీత , ఓంకార్ యాదవ్, హెడ్మాస్టర్ ప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మెగా టీచర్స్ పేరెంట్ సమ్మేళనం 2.0 లో మంత్రి టి.జి.భరత్ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్ టీచర్స్ మెగా ఆత్మీయ సమ్మేళనం 2.0 లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఇదే కాలేజీలో నేను మా సోదరి ఇంటర్మీడియట్ పూర్తి చేశామని తెలియజేశారు.ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేసే విషయంలో అనేక నిర?యాలు తీసుకుంటూ పరిశ్రమలు నెలకొల్పే చర్యలు చేపడుతూ ఉందని, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఉద్యోగాలు సాధించే ఇతర శిక్షణలను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.99% మార్కులు సాధించామని సంత ృప్తి చెందరాదని ఉద్యోగాల కోసం అదనంగా అవసరమైన కోర్సులు చదవాలని , అవసరమైన శిక్షణ పొందాలని అప్పుడే కోరుకున్న విధంగా భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చెడు సావాసాలకు వెళ్లరాదని తెలుపుతూ ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రమాదకర మత్తుపదార్థాలకు బానిసలు కారాదని తెలియజేశారు. మంచి పోషకాహారం తీసుకుంటూ ప్రతి రోజూ కనీసం ఒక గంట పాటు క్రీడలు కానీ వ్యాయామం తప్పని సరిగా చేసి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాల కు త్రాగునీటి కొరకు మినరల్ వాటర్ ప్లాంట్ ను , గ్రౌండ్ లెవెలింగ్ చేయించాలని మరియు ఇతర సమస్యలను వివరించగా మంత్రి సమాధానమిస్తూ... కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కర్నూలు పాఠశాలలకు అవసరమైన పనుల నిమిత్తం ఏడు కోట్ల రూపాయల ఖర్చు ఉంటుందని అంచనాకు రావడం జరిగిందని కావున ఆ సమస్యలు తీర్చే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీసీ విభాగంలో 986 మార్కులు సాధించి ఆంధ్ర రాష్ట్రంలో టాపర్ గా నిలిచిన పావని ని, షైనింగ్ స్టార్స్ గా గుర్తించిన వారిని మరియు టైక్వాండో క్రీడల లో మెడల్ లు సాధించిన వారిని మంత్రి అభినందించి సన్మానించారు. తొలుత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ పద్మావతి లెక్చరర్ రెహమాన్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు..

### కరస్పాండెంట్లు సిధిన్ సాముయెల్, మల్లెల శ్రీను..



మహానంది, పల్లె వెలుగు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఏర్పాటు చేసారని పాఠశాలల కరస్పాండెంట్లు సిధిన్ సాముయెల్, మల్లెల శ్రీను పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి,శివరామక ృష?,సాయి గీతాంజలి పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మహానంది మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో, మండల అధికారులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులో నైపుణ్యాభివ ృద్ధిని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యా ప్రణాళికతో పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.విద్యార్థులు ఈ విషయంపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకునే కోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను వారికి ఇష్టమైన విద్యను అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని, వారికి ఇష్టం లేని విషయంలో బలవంతంగా వ్యవహరించరాదని తెలిపారు. ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు చక్కగా వినియోగించుకొని పాఠశాలల్లో తమ పిల్లల చదువు , వ్యవహారం ఏ విధంగా ఉన్నదని టీచర్ల ద్వారా తెలుసుకోవాలని, తద్వారా పిల్లలకు కావలసిన సహకారం అందించాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యపడుతుందని ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన తల్లిదండ్రులు అందరికి క ృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిబద్ధత విద్యారంగ పురోగతికి మూలస్తంభమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## అక్షర శ్రీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

### ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న అక్షర శ్రీ యాజమాన్యం.

### ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ వినతి పత్రం అందజేసిన బీ డీ ఎస్ ఎఫ్, పి డి ఎస్ యు నాయకులు.

### బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్, పి.డి.ఎస్.యు జిల్లా సహాయకార్యదర్శి కె.సోమశేఖర్.




ఆదోని పల్లె వెలుగు జూలై 10 ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అక్రమంగా ఫీజులు వసూలు చేయడంతోపాటు ఇంటర్మీడియట్ పుస్తకాల పేర్లతో విద్యా వ్యాపారం చేస్తున్న అక్షరశ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ , పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు.గురువారంనాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ ఇందిర కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (బి.డి.ఎస్.ఎఫ్)రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని అక్షర శ్రీ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూళ్లు చేయడంతో పాటు ఇంటర్మీడియట్ కోర్సుల ద్వారా నీట్, జెఈఈ మెయిన్స్, ఐస్టర్ పుస్తకాల పేర్లతో వ్యాపారం చేస్తున్నారని అన్నారు .ప్రధానంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను ,విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి ఇంటర్మీడియట్ పుస్తకాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో అక్రమంగా వేలాది రూపాయలను పుస్తకాల రూపంలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ కోర్సు కు వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. పట్టణంలో మరికొన్ని జూనియర్ కళాశాలలో రేకుల షెడ్ల కింద విద్యను బోధిస్తూ లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దన్నుకుంటున్నారని, కళాశాల విద్యార్థులకు ఆట స్థలాలు లేవని, కళాశాలలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. జిల్లాలోని ఆర్ఐఓ నిద్రావస్థలో ఉండడం వలన ప్రైవేట్ కార్పొరేటర్ కళాశాలలు అక్షరాలతో లక్షల వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు.కావున ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు తక్షణమే స్పందించి అక్షర శ్రీ జూనియర్ కళాశాలపై తనిఖీలు నిర్వహించాలని, పుస్తకాల రూపంలో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని,కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. అంతేకాకుండా ఆదోని పట్టణంలో ఉన్న మరి కొన్ని జూనియర్ కళాశాలలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని , ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# “చదువు ఒక్కటే మార్గం...!”

## ధర్మాపేట పాఠశాలలో సీఐ.

## నాగ శేఖర్ సందేశం

## విద్యార్థులకు క్రికెట్ కిట్లు పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో చదువు... క్రమశిక్షణ... క ృషి %--% ఇవే భవిష్యత్తును వెలిగించే మూడు దీపాలు అని సీఐ. నాగ శేఖర్ అన్నారు. నగరంలోని ధర్మాపేట మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ %--% టీచర్స్ మీటింగ్ (%పీటీఎం%) కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విద్యార్థులతో మమేకమయ్యారు. వారికి క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ నాగ శేఖర్ మాట్లాడుతూ %--% "పాఠశాలనే నిజమైన జీవిత బాటవేసే పునాది. నేనూ ఇలానే చిన్నప్పుడు ప్రభుత్వం పాఠశాలలో చదివినవాడిని. నేటి పిల్లలు కూడా అదే బాటలో నడిచి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఎత్తైన శిఖరాలను అధిరోహించవచ్చు. చదువుతో పాటు ప్రవర్తన, ఆచరణ, మర్యాదలు కూడా ఎంతో అవసరం. ఇది మన విలువల్ని గౌరవాన్ని పెంచుతుంది" అని చెప్పారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించుకోవాలి, ఇతరులతో పోల్చుకుని న్యూనతాభావంతో ఉండకూడదని సూచించారు. "ప్రతిభ దాగి ఉండొచ్చు కానీ అణగదీయకూడదు. కష్టపడి సాధన చేస్తే ఎంతటి లక్ష్యమైనా చేరవచ్చు" అని ఆయన ధైర్యం నింపారు. చదువుతో పాటు ఆటలు కూడా అవసరం విద్యా జీవితం-%ఆత్మీభిఅభివ%ం ఉండాలన్నారు. పుస్తకాల మధ్యలో కాస్తనైనా ఆటలకు స్థానం ఉండాలని సూచించారు. ఆటల ద్వారా అనేక మానవీయ విలువలు %--% టీం స్పిరిట్, ఓర్పు, ఆత్మవిశ్వాసం వ ృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రికెట్ కిట్లు అందజేశారు. విద్యార్థులతో భోజనం %--% మమకారానికి నిదర్శనం పాఠశాలలో విద్యార్థులతో కలసి సీఐ భోజనం చేశారు. చిన్నారుల్లో ఆనందం ఉప్పొంగిపోయింది. సీఐతో సంభాషించేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ భారతి బాయ్, ఉపాధ్యాయులు ప్రవంతి, సుదర్శన్, స్థానిక బీజేపీ నాయకులు కట్టెల రామాంజనేయులు మిత్ర బ ృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మట్టిని కూడా బంగారంగా మార్చే శక్తి గురువుదలది



## నెహ్రూ మెమోరియల్ స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.

ఆదోని పల్లె వెలుగు జూలై 10 మట్టిని కూడా బంగారంగా మార్చే శక్తి గురువుల్లో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. గురువారం ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందని ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన విధానం పాఠశాలల్లో జరుగుతున్నటువంటి అభివ ృద్ధి, మౌలిక సదుపాయాలు, కూటమి ఏర్పడ్డాక నూతనంగా అమలు చేస్తున్న పనులు ప్రవేటు, కార్పొరేటు దీటుగా విద్యా వ్యవస్థ ను మార్పు చేయడానికి ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వంద సంఖ్య లో అనుభవజ్ఞులైన ప్రభుత్వ టీచర్లు మనకు అందుబాటులో ఉన్నారన్నారు. బ్రహ్మాండమైన మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్నిసన్న బియ్యంతో అందిస్తున్నామని తెలిపారు.తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి 13,000 రూపాయలు అందిస్తున్నామని ఇలాంటి మంచి ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రం లో ఎప్పుడూ లేదని తెలిపారు. ఆదోనిలో ప్రభుత్వ పాఠశాలలో చదివే ఏ విద్యార్థికి కష్టమొచ్చిన అర్ధరాత్రి అయినా నన్ను వచ్చి కలవచ్చని వెంటనే మీ సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ,స్కూల్ హెడ్మాస్టర్, టీచర్స్,పేరెంట్స్,స్టూడెంట్స్ పాల్గొన్నారు.




## సంజయ్ గాంధీ వల్లే ఆ ఘోరాలు..

## ఎమర్జెన్సీపై శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్.. దేశ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిన ఎమర్జెన్సీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ వ్యవహరించిన తీరు అత్యంత క్రూరంగా ఉందని, ఆయన చర్యలు మతాల్లో చెప్పలేని హింసకు దారితీశాయని తీవ్రంగా విమర్శించారు. ఎమర్జెన్సీని కేవలం ఒక మరపురాని ఘట్టంగా కాకుండా, ఓ గుణపాఠంగా చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ మలయాళ పత్రికకు రాసిన వ్యాసంలో థరూర్ ఈ విషయాలను ప్రస్తావించారు. “1975–77 మధ్యకాలంలో సంజయ్ గాంధీ గ్రామీణ ప్రాంతాల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి హింసను మార్గంగా ఎంచుకున్నారు. అదుపులేని అధికారం నిరంకుశత్వానికి ఎలా దారితీస్తుందో ఆనాటి ఘటనలు నిరూపించాయి. ఆ చర్యలను తర్వాత ‘దురద ృష్టకరం’ అని అభివర?ించినా, ఆ గాయాలను ఎవరూ మర్చిపోలేరు”

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 50,000/-జరిమాన.

### మహిళలు / చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే శిక్ష తప్పదు.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో 20/01/2021 వ తేదీన లక్ష్మీ రెడ్డి పొలములో నాలుగు సంవత్సరాలు వయసు గల చిన్న పాప పై కొండబోయిన చిన్న ఎల్లయ్య అలియాస్ తెలుగు ఎల్లయ్య వయస్సు 49 సంవత్సరాలు అత్యాచారానికి పాల్పడినట్లు పాప తండ్రి శీను ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని, అప్పటి ఎస్సై ఈ మారుతి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అప్పటి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ అయిన ఏ. రాజేంద్ర ఎస్ డి పి ఓ, ఆళ్లగడ్డ కేసు ను అన్నీ కోణాల్లో క్షుణ?ముగా దర్యాప్తు చేసి, ముద్దాయి అయిన కొండబోయిన చిన్న ఎల్లయ్య ఏ తెలుగు ఎల్లయ్య ను అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపడం జరిగింది.తదనంతరం దర్యాప్తు పూర్తిచేసి %ావంంఅశీఅం జీబనస్త్రవ, ూశీఎంశీ జశీబతీ, ఖబతీఅశీశీ్ర% కోర్ట్ నందు మొత్తముగా 22 మంది సాక్షులతో చార్జి షీట్ ఫైల్ చెయ్యడం జరిగిందని తెలిపారు. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ నిరంతర పర్యవేక్షణ,ఆళ్లగడ్డ డి.ఎస్.పి కే. ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ డి మురళీధర్ రెడ్డి ఆద్వర్యంలో చాగలమర్రి ఎస్సై బి సురేష్ పోలీసు వారు సరైన సాక్షాదారాలను కోర్టుకు సమర్పించగా సదరు కేసుకు సంబందించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు సి.వి శ్రీనివాసులు వాదనలు వినిపించగా గౌరవ జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్ట్ కర్నూల్ వారు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 50,000/- రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించటమైనది. క్రమము తప్పకుండా సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా హాజరు పరచేలా చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన డి మురళీధర్ రెడ్డి, చాగలమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన బి సురేష్ మరియు కోర్ట్ పిసి 645 పి ఈశ్వరయ్య ను, గౌరవ నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ అభినందించారు.



# అధికారులకు దొమ్మర జాతి కనపడదా

### కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు ను కలిసిన దొమ్మర కులస్తులు. మాకు ఇంటి స్థలాలు ఇచ్చే ఆదుకోండి.



ఆదోని పల్లె వెలుగు జూలై 10 50 సంవత్సరాలుగా దొమ్మర జాతి పేదలు కనపదరా దొమ్మర జాతి వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోండి ఎంపీ బస్తిపాటి నాగరాజుకు కోరిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు బోయమునిస్వామి దొమ్మర జాతి కులస్తులు.మండల కేంద్రమైన దేవనకొండలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమ్మేళన కార్యక్రమానికి వచ్చినటువంటి కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజుకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు బోయ మునిస్వామి దొమ్మర జాతి కులస్తులు కలిసి గత 40 సంవత్సరాల నుండి దేవనకొండ గ్రామములో దొమ్మర జాతి కులస్తులు ఇంటి నివాస స్థలము లేక ప్రైవేటు స్థలాల్లో దేరా ఏసుకుని సర్కస్ చేసుకుంటూ ప్రైవేటు స్థలంలో తల దాచుకుంటూ కూలి నాలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అనేక దఫాలుగా పాలకులకు అధికారులకు విన్నవించిన ఈ పేద జాతి వాళ్ళ సమస్యను పట్టించుకోవడంలేదని వారు ఎంపీ ద దృష్టికి తీసుకెళ్లారు గతంలో తమరికికూడా ఈ సమస్య గురించి తెలిపాము కానీ పరిష్కారం కాలేదని వీరికి ఓటు కార్డు రేషన్ కార్డు ఆధార్ కార్డు ఉన్నాయని గత పాలల్లో ఇంటి స్థలాలు ఇస్తామని నమ్మబలికి మోసం చేశారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము చిత్తశుద్ధితో ఆలోచించి అత్యంత నిరుపేదలు భూమి ఇండ్లు లేనటువంటి నిరుపేదలైనటువంటి దొమ్మర జాతి వారికి ఇంటి నివాస స్థల పట్టా మంజూరు చేసి ఇల్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు స్పందిస్తూ ఎమ్మార్వో రామాంజనేయులు ఈ సమస్యను తక్షణమే కలెక్టర్ ద దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించాలని నివేదకను తయారు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమములో దొమ్మర జాతి కులస్తులు ధర్మ,రాము,నాగరాజు, సరోజ,చిన్నా, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సంప్రదాయబద్ధంగా శాకంభరీ ఉత్సవం పాల్గొన్న ఈవో శ్రీనివాసరావు దంపతులు







పల్లె వెలుగు శ్రీశైలం.... నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవస్థానంలో ఆషాఢపౌ?మిని పురస్కరించుకుని ఈ రోజు శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం నిర్వహించబడింది.ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆకుకూరలు, కూరగాయలు, వివిధ రకాల ఫలాలతో శ్రీ భ్రమరాంబాదేవి వారిమూలమూర్తికి, ఉత్సవమూర్తికి, ఆలయప్రాంగణంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి,అన్నపూర్ణా?దేవి అమ్మవారికి,గ్రామదేవత అంకాళమ్మ అమ్మవారికి శాకాలంకరణ,ఉత్సవసంబంధి పూజాదికాలు జరిపించబడ్డాయి. ఉత్సవంలోభాగంగానే అమ్మవారి ఆలయప్రాంగణాన్ని పలురకాల ఆకుకూరలు, కూరగాయలతో అలంకరించడంతో భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు.సుమారు 3,000 కేజీలకు పైగా వివిధ రకాల కూరగాయలు, సుమారు 100 గుమ్మడికాయలు,2000లకు పైగా నిమ్మకాయలు,600 రకాల ఆకు కూరల కట్టలు అమ్మవారి అలంకరణ మండపంలో అలంకరించారు ఆగమశాస్త్రానుసారంగా శ్రీభ్రమరాంబాదేవివారికి ఉత్సవ పూజాదికాలు నిర్వహించారు ఆలయ వేద పండితులు అర్చక స్వామి ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరావు దంపతులతో పాటు ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...







# విద్యార్థినిలతో కలిసి భోజనం చేసినా మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పిటీఎం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించడంతోపాటు విద్యార్థినీలతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విద్యార్థినిలతో కలిసి మంత్రి ఫరూక్ భోజనం చేయడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# విద్య మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం

### మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాల్ చౌదరి.



ఆదోని పల్లె వెలుగు జూలై 10 మెగా పేరెంట్స్ డే సందర్భంగా హనువాల్ గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులతో టీడీపీ యువ నాయకుడు భూపాల్ చౌదరి పాల్గొన్నారు. ఆదోని నియోజకవర్గానికి చెందిన హనువాల్ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్ డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు భూపాల్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యే మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం. కష్టపడితే ఏదైనా సాధ్యమే. మన గ్రామాల నుంచే డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు రావాలి అని ప్రోత్సహించారు. అలాగే, తల్లిదండ్రులకు మంచి విద్యను అందించడంలో భాగస్వాములై ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . ఎవరూ మోసపోకండి సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈ మధ్య కాలంలో సైబర్ నేరాగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని తక్కువ సమయంలో అధిక లాభాలు ఇస్తామని ప్రలోభ పెట్టే మోసగాళ్లు, ప్రత్యేకంగా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలను టార్గెట్ చేస్తున్నారని పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు గురువారం తెలిపారు. ఇటీవలి కాలంలో కర్నూలు జిల్లాలో మరియు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ఆన్‌లైన్ పెట్టుబడి మోసాల కేసులు నమోదవుతున్నాయని ఈ మోసాల్లో ప్రజలు వందల నుంచి వేల రూపాయలు డబ్బులు నష్ట పోతున్నారన్నారు.

**మోసపూరిత విధానం / తీరు :-** ప్రారంభం: మోసగాళ్లు ముందుగా టెలిగ్రామ్/వాట్సాప్ గ్రూప్‌లకు "ఇన్వెస్ట్ చేసి డబ్బు డబుల్ చేసుకోండి" అంటూ లింకులు పంపుతారు. లాభం చూపి : ప్రాథమికంగా మీరు పెట్టిన రూ. 1000 లేదా రూ. 2000 కు డబల్ లాభాలు వచ్చేలా నమ్మిస్తారు.

మరింత డిపాజిట్ : ఆ తర్వాత భారీ లాభాల కోసం మరిన్ని డిపాజిట్లు చేయమంటారు %--% రూ. 10,000 లేదా రూ. 50,000 వరకూ.మోసం: చివరికి యాప్/లింక్ బ్లాక్ చేయడం, డబ్బు విత్‌డ్రా కాకపోవడం లాంటివి చేస్తారు.

**ఇటీవల నమోదైన ఉదాహరణలు:** కేస్ 1: ఓ మహిళా ఉద్యోగిని రూ. 1.2 లక్షలు నష్టపోయింది %--% "కంటెంట్ రివ్యూ చేసి డబ్బు సంపాదించండి" అంటూ వచ్చిన లింక్‌లో ఇన్వెస్ట్ చేసిన తర్వాత యాప్‌కి యాక్సెస్ లేకుండా పోయింది. కేస్ 2: ఓ యువకుడు రూ. 75 వేలు మోసపోయాడు %--% "షేరింగ్ మార్కెట్ ట్రేడింగ్ లో గ్యారెంటీ ప్రాఫిట్" అంటూ వచ్చి నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్‌కు డబ్బు పంపించాడు.


**ప్రజలకు సూచనలు:** ? %=దీ×, ూజబఁదీ×% వంటి చట్టబద్ధ సంస్థల నుండి గుర్తింపు పొందని ఏదైనా ఫైనాన్స్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా డబ్బు పెట్టవద్దు. ? 'గ్యారెంటీ లాభం' అని చెప్పే ప్రతీ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ను సందేహంతో చూడండి. ? డబ్బు పంపే ముందు కంపెనీ యొక్క వెబ్‌సైట్, రివ్యూలు, రిజిస్ట్రేషన్ వివరాలు తెలుసుకోండి. ? ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండండి. ? మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ సెల్‌కు ఫిర్యాదు చేయండి.

**ఫిర్యాదులకు:** ?? నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్: 1930 ?? వెబ్‌సైట్: %ఒఒఒ.ఎంవవతీఎతీఅవఎ.ర్తీశీఙ.ఱఅ



# గుళికలు డోసు అయి యువకుడు మృతి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 10 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకనూరు గ్రామానికి చెందిన చిలకల జగదీష్(22) అనే యువకుడు గురువారం మృతి చెందాడని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. జగదీష్ ఉదయం పొలానికి వెళ్ళాడని విషపు గుళికలు పొలంలో చల్లుతూ ఉండగా విష ప్రభావం కారణంగా కళ్ళు తిరిగి పడిపోయాడని ఎస్ఐ తెలిపారు. బాధితుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బంధువులు చికిత్స నిమిత్తం తరలించారు. అయితే జగదీష్ అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.



# సముద్రంలోకి కుంగుతున్న జపాన్ ఎయిర్‌పోర్ట్

ప్రపంచ ఇంజినీరింగ్ అద్భుతంగా పేరుగాంచిన జపాన్‌లోని కన్సాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రస్తుతం పెను ప్రమాదంలో చిక్కుకుంది. ఒసాకా బే ప్రాంతంలోని రెండు కృత్రిమ దీవులపై నిర్మించిన ఈ భారీ విమానాశ్రయం క్రమంగా సముద్రంలోకి కుంగిపోతోంది. దీనిని కాపాడుకునేందుకు జపాన్ ప్రభుత్వం కోట్లాది డాలర్ల ఖర్చుతో తక్షణ చర్యలు చేపట్టింది. 1994లో ప్రారంభమైనప్పుడు కన్సాయ్ ఎయిర్‌పోర్ట్ సాంకేతికతకు మారుపేరుగా నిలిచింది. కానీ, అది నిర్మించిన సముద్ర గర్భంలోని మృదువైన బంకమట్టి పునాది, భారీ నిర్మాణపు బరువును మోయలేకపోతోంది. దీంతో నిర్మాణం ప్రారంభమైన 1980 నుంచి ఇప్పటివరకు ఈ విమానాశ్రయం ఏకంగా 13.6 మీటర్ల మేర కుంగిపోయింది. కార్యకలాపాలు మొదలైన తొలి 8 ఏళ్లలోనే 12 మీటర్ల కుంగుబాటు నమోదవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. విమానాశ్రయం సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ, సేవల విషయంలో మాత్రం ప్రపంచ రికార్డులు సృష్టిస్తోంది. 2024లో ప్రపంచంలోనే అత్యుత్తమ లగేజ్ హ్యాండ్లింగ్ ఎయిర్‌పోర్ట్‌గా ఇది గుర్తింపు పొందింది. అదే ఏడాది దాదాపు 3.06 కోట్ల మంది ప్రయాణికులు ఈ విమానాశ్రయం ద్వారా రాకపోకలు సాగించారు. 2018లో వచ్చిన జెబీ తుఫాను సమయంలో ఈ విమానాశ్రయం వరదల్లో చిక్కుకుని తాత్కాలికంగా మూతపడింది. ఈ ఘటనతో కుంగుబాటు సమస్య తీవ్రత ప్రపంచానికి తెలిసింది. దీంతో అప్రమత్తమైన జపాన్ ప్రభుత్వం, విమానాశ్రయాన్ని కాపాడేందుకు 150 మిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేస్తోంది. సముద్రపు గోడలను బలోపేతం చేయడం, ప్రత్యేకమైన శాండ్ డ్రెయిన్‌లను ఏర్పాటు చేయడం వంటి పనులతో కుంగుబాటును అడ్డుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. డిసెంబర్ 2024 నాటి గణాంకాల ప్రకారం, మొదటి దీవిలో కుంగుబాటు సగటున 6 సెంటీమీటర్లకు తగ్గింది. అయితే, రెండో దీవిపై పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. అక్కడ సగటు కుంగుబాటు 21 సెంటీమీటర్లుగా నమోదైంది. ఈ ఇంజినీరింగ్ అద్భుతాన్ని ప్రకృతి శక్తుల నుంచి కాపాడుకోవడం జపాన్‌కు పెద్ద సవాల్‌గా మారింది.



# కప్పట్రాళ్ళ గ్రామంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన....

## ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్ కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

## కప్పట్రాళ్ళ గ్రామంలో మెగా టీచర్స్ పేరెంట్ " 2.0 మీటింగ్... విద్యార్థులతో ఆత్మీయ సమావేశం.







**పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి. గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలి. గత ఏడాది 10, 9 వ తరగతులలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన... జిల్లా ఎస్పీ.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దేవనకొండ మండలం, కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలలో " మెగా టీచర్స్ పేరెంట్ " 2.0 మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ... ఈగల్ ఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ . డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే మన లక్ష్యం... సమిష్టి క ృషితో డ్రగ్స్ ను పారద్రోలుదాం. డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి క ృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకే రవిక ృష? ఐపియస్ , కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు పిలుపునిచ్చారు. గురువారం దేవనకొండ మండలం , కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో " మెగా టీచర్స్ పేరెంట్ " 2.0 మీటింగ్ నిర్వహించారు. ఈగల్ ఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ లు ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై అవగాహన చేశారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశం పై ఐజి , జిల్లా ఎస్పీ లు అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందరరేగా ఈగల్ ఐజి ఆకే రవి క ృష? మాట్లాడుతూ... " మెగా టీచర్స్ పేరెంట్ " 2.0 మీటింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్ నిషేధిత గ్రామంగా రాష్ట్రంలోనే కప్పట్రాళ్ళ గ్రామం మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలంటే పిల్లల తోనే సాధ్యమన్నారు.

పిల్లల భవిష్యత్తు బాగుండాలని విద్యార్థులతో కలిసి ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ బడులకు విద్యార్థులు బాగా రావాలన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ", "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్థులు చదువుకోవాలి, సాధించాలంటే ఎక్కడ ఉన్నా సాధించవచ్చన్నారు. పుస్తకాలు బాగా చదవాలన్నారు. 10 వ తరగతిలో 100 శాతం ఫలితాలు ఈ స్కూల్ విద్యార్థులు సాధించాలన్నారు. ఐజి ఆకే రవిక ృష? తండ్రి అయిన ఆకే పల్లంరాజు గారి జ్ఞాపకార్థంగా గత ఏడాది 10 వ తరగతి, 9 వ తరగతులలో ప్రథమ , ద్వితీయ , త ృతీయ స్థానాలలో మంచి మార్కులతో ఉత్తీర?త సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహాలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కప్పట్రాళ్ళ గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలన్నారు. కప్పట్రాళ్ళ గ్రామాన్ని ఐజి ఆకే రవికృష? దత్తత తీసుకోవడం కప్పట్రాళ్ళ గ్రామ ప్రజల అద ృష్టంగా భావిస్తున్నామన్నారు.

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు.

**వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.** అనంతరం ఈ గల్ ఐజి ఆకే రవిక ృష? , జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల విద్యార్థులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమం కంటే అంతకు ముందుగానే ఐజి ఆకే రవిక ృష? దత్తత గ్రామమైన కప్పట్రాళ్ళ గ్రామంలోని తానా భవనంలో కప్పట్రాళ్ళ రైతులతో పాటు దేవనకొండ మండలంలోని కొన్ని గ్రామాల రైతులకు సేట్రీస్ మరియు నవ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణి చేశారు. గ్రామంలో సే ట్రీస్ ద్వారా నాటిన పండ్ల తోటలను పరిశీలించారు. వ్యవసాయ పరికరాలు అందజేశారు. పొదుపు మహిళలతో మాట్లాడారు. బయో గ్యాస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాల్మికి సంఘం స్టేట్ చైర్మన్ బొజ్జమ్మ , పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , దేవనకొండ సిఐ వంశీనాథ్, ఎంపిటిసి చింతమాను రూపమ్మ, కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రశాంతి, విశ్రాంత హెడ్ మాస్టర్ రామరాజు, హైస్కూల్ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటి రమేష నాయుడు, వ్యవసాయ అధికారి అక్బర్ భాషా, సే ట్రీస్ మేనేజర్ బి నారాయణ , నవ యూత్ అసోసియేషన్ సీఈవో యు నరసింహులు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, గ్రామస్తులు కప్పట్రాళ్ళ మల్లికార్జున, మధు, ఈరన్న, ఎల్ ఐ సి రాజు, చింతమాను రవికుమార్, ఈగల్ టీం సిబ్బంది, కప్పట్రాళ్ళ గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

# అమరావతి నగర్ లో మెగా పేరెంట్స్ డే

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**



ఆదోని పల్లె వెలుగు జూలై 10 ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు నందు హైస్కూల్ మరియు ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శివజ్యోతి మరియు రాముడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పిల్లలు - తల్లిదండ్రుల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీమతి గీత పాల్గొన్నారు.ఈ సందరరేగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్కూల్ ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి పిల్లల తల్లిదండ్రులు ఎలా ఉండాలి , పిల్లల ప్రవర్తనపైన,చదువుపైన ఎలా శ్రద్ధ చూపాలి అనే విషయాలను చర్చించుకుని పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పించడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను చర్చిడం కోసం సంవత్సరానికి ఒకసారి లేదా రెండు సార్లు ఇటువంటి సమావేశాలను ఏర్పాటు చాలా సంతోషకరమైన నిర?యమని కనుక పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను క్షుణ?ంగా అర్థం చేసుకుని పిల్లల పట్ల జాగ్రత్త వహించి పిల్లలకు మంచి విద్యను చదివించి ప్రయోజకులను చేసుకుంటే ఆర్థికంగా వెనుకబడిన మన కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ముందడుగు వేసే అవకాశం ఉంటుంది కాబట్టి పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల వారి ప్రవర్తన పట్ల, వారి చదువులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, కౌన్సిలర్ లలితమ్మ సూచించారు.అనంతరం విధ్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు అలాగే మొక్కలు నాటించడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన స్కూల్ పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ,నూర్జహాన్, పరుశురాం,ఉపాధ్యాయులు విజయభాస్కర్,ప్రసన్నకుమారి, సుబాన్,రమేష్ నాయక్, నాగార్జున,నరశింహులు, విజయమోహన్,మౌనిక,శ్రీకాంతమ్మ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎన్నికల్లో బీఎల్‌వోలు ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండోరోజు బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకారంలో కామేశ్వరీదేవి.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలోని దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ కామేశ్వరీదేవి అమ్మవారిని శాకాంబరీదేవిగా కాయగూరలతో అలంకరించారు. గురువారం ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధులతో ఆషాఢ (గురు, వ్యాస) పూరి?మని పురస్కరించుకొని అమ్మవారి జన్మనక్షత్రం పూర్వాడ నక్షత్రం కారణంగా గణపతిపూజతో విశేష పూజాధికాలను వేదపండితులు రవిశంకరఅవధాని బ ృందం వేదోక్తంగా నిర్వహించారు. సమస్త ప్రజానీకానికి అన్నపానాదులు ఇవ్వాలన్న సంకల్పంతో దేవతలు, మహర్షులు, ఎళీళీషులు, మునులు అనుసరించిన విధానాలతో శాకాంబరీ అలంకార పూజలను చేయడం జరిగింది. ఈ కూరగాయలు, పండ్లను బుక్కాపురం గ్రామానికి చెందిన మానికింది కిశోర్తోపాటు హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కు చెందిన వ్యాపారులు జంగా రెడ్డి, జయప్రకాష్ రెడ్డిలతోపాటు పలువురు వ్యాపారులు సుమారు 2 టన్నుల కూరగాయాలను విరాళంగా అందజేశారు. కాయగూరలు, పండ్లను అమ్మవారితోపాటు మండపాలను సుందరంగా అలంకరించడంతో భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. అలంకారాలు చేసిన కూరగాయలతో అన్న ప్రసాదం తయారుచేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# నేడు సర్వసభ్య సమావేశం



సి బెళగల్ పల్లె వెలుగు జూలై 10 సి బెళగల్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునప్ప ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాణమ్మ తెలిపారు ఎంపీడీవో మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు జరగబోయే సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని పంచాయితీల ఎంపిటిసిలు సర్పంచులు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో తప్పక హాజరు కావాలన్నారు

# చంద్రబాబు కాళ్లకు నమస్కరించిన నారా లోకేశ

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో కొనసాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న చంద్రబాబు పాదాలకు మంత్రి నారా లోకేశ్ నమస్కరించారు. అనంతరం తల్లుల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాల్స్ ను ముఖ్యమంత్రితో కలిసి వీక్షించారు. ఫొటోలు దిగారు. అనంతరం ఎన్ సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం మధ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సందరరేగా వారికి ఘనస్వాగతం పలికారు. ముందుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న చంద్రబాబు, లోకేశ్ పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం హాజరు మొదలైన అంశాలతో కూడిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందరరేగా ఒకే కుటుంబానికి చెందిన పదో తరగతి ఏ సెక్షన్ కు చెందిన పి.రిహాన్ బాష, పి.జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలు మారలేదు.. రాష్ట మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైఎస్సార్సీపీ నేతలు ఇంకా మారలేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్‌లోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివ ృద్ధిని వివరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. తమ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్లి వీటన్నింటిని వివరించి ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన అభివ ృద్ధి గురించి అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మరో రెండు మూడు దశాబ్దాలు ఇలాగే కొనసాగితే దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ ఉంటుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే.. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం వైఎస్సార్సీపీ పార్టీ నాయలకులకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నప్పటికీ ఆయన ఇంకా వాటిని సమర్థించుకోవడం తగదన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ ఎవరో ఏదో మూలన చెప్పిన వ్యాఖ్యలను పట్టుకుని దాన్నే పెద్దగా చూపిస్తూ సాక్షి పేపర్‌లో, ఛానెల్‌లో వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సాక్షి పేపర్‌ను, ఛానెల్‌ను బ్యాన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్పొరేటర్ విజయ్ లక్ష్మీ, వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.



# యెమెన్ లో నర్సు నిమిష ప్రియకు ఉరిశిక్ష...

యెమెన్‌లో వ్యాపార భాగస్వామి హత్య కేసులో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమె ఉరిశిక్ష అమలుకు సమయం దగ్గరపడుతున్న వేళ, ఈ కేసును విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం ముందుకొచ్చింది. నిమిష ప్రియను కాపాడేందుకు దౌత్యపరమైన చర్యలు చేపట్టేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ఈ పిటిషన్‌పై ఈ నెల 14న విచారణ జరపనున్నట్లు సుప్రీం కోర్టు ధర్మాసనం గురువారం తెలిపింది. కాగా, ఈ నెల 16నే నిమిష ప్రియకు ఉరిశిక్షను అమలు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయని,

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు ...




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు డిస్పీ జె. బాబు ప్రసాద్ గారు 3 పోలీసు బ ృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను గురువారం తనిఖీ చేయించారు. కర్నూలు పట్టణంలోని రవీంద్ర భారతి జూనియర్ కళాశాల- క్రిషా?నగర్ , కేశవ రెడ్డి స్కూల్, గుడ్ షప్పర్ట్ స్కూల్, తదితర స్కూళ్ళు , కళాశాల పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసు అధికారులు తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల ద ృష్టికి తీసుకురావాలని విద్యార్థిని , విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారి పై నిఘా ఉంచి 17,467 మందిని జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలలోని విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు ఆకతాయిలకు కౌన్సిలింగ్ చేశారు.



# సచివాలయాల సర్వేయర్ల బదిలీ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 10 : బండి ఆత్మకూరు మండలంలోని పలు సచివాలయాల్లో సర్వేయర్లుగా పనిచేస్తున్న వారిని బదిలీ చేస్తూ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ మునివన్నన్ ఉత్తర్వులు జారీ చేశారు. బి కోడూరులో సర్వేయర్ గా పనిచేస్తున్న చౌటుపల్లి శ్రీనాథును పెద్దకొట్టాలకు బదిలీ చేశారు. సంత జుటూరులో పనిచేస్తున్న సిద్ధగాల్ల అరుణ్ కుమార్ ను వెలుగోడు మండలం మోత్కూరు బదిలీ చేశారు. ఏ కోడూరులోని నల్లగట్ల సుభాష్ ను బుక్కాపురానికి పార్నపల్లె లోని ముల్లారహిమాన్ ను గడివేముల మండలం మంచాలకట్టకు, బండి ఆత్మకూరులో పనిచేస్తున్న కనకల రవిని బిల్లాలాపురానికి, పెద్దదేవలాపురంలో పనిచేస్తున్న షేక్ అక్రమును బండి ఆత్మకూరు టు సచివాలయానికి, సింగవరంలోని జల్లి నరసింహ ప్రసాద్ ను సిరివెళ్ల మండలం జీనేపల్లికి, భోజనంలో పనిచేస్తున్న షేక్ జాహిద్ హుస్సేన్ ను కొత్తపల్లి మండలం కొక్కెరంచకు, ఈర్లపాడు లో పనిచేస్తున్న బాలార్షి ని కొత్తపల్లి మండలం గోకవరానికి, కడమల కాలువలో పనిచేస్తున్న షేక్ ఫయాజ్ ను ఏలూరు టు సచివాలయానికి బదిలీ చేశారు. బండి ఆత్మకూరు టు సచివాలయంలో పనిచేస్తున్న శ్వేతారాణిని టంగుటూరుకు చిన్నదేవులాపురంలో పనిచేస్తున్న సుగుణావత్ సాయి సాయినాథ్ నాయక్ ను ఈర్నపాడుకు, నారాయణపురం లో పనిచేస్తున్న రామాపురం ఎల్లా రేణుకను సీతారామపురానికి, జి లింగాపురంలో పనిచేస్తున్న స్వర?లతను సిరివెళ్ల ఒకటి సచివాలయానికి, ఎర్రగుంట్లలో పని చేస్తున్న నారాయణ శ్రావణిని వెలుగోడు 4 సచివాలయానికి బదిలీ చేస్తూ సర్వే అండు ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ మునివన్నన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తెల్లపాడు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ కమిటీ మీటింగ్

**కలసపాడు జూలై 10 పల్లె వెలుగు** కలసపాడు: మండలంలోని తెల్లపాడు యస్సీ కాలనిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ నందు ప్రధానోపాధ్యాయులు నాగరాణి ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు బాస్ స్వఛరేద సేవా సంస్థ (ఎన్. జి. ఓ.) అధ్యక్షులు 1994లో పూర్వపు ప్రథమ విద్యా కమిటీ చైర్మన్ ఒద్దెపోగు యోహాను మాట్లాడుతూ 1994 వ సంవత్సరములో టీడీపి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాఠశాల విద్యా కమిటీ విధానం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీలు పాఠశాల యొక్క పురోగతికి కృషి చేసే విధంగా ప్రభుత్వ ఉద్యోగుల కాకుండా స్థానిక సామాజిక యువత విద్యా విధానంపై అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రాంతాలలో పేద బడుగు బలహీన వర్గాల చెందిన తమ కుటుంబాల పిల్లలను విద్యావ%శీ%తులు చేసేందుకు ప్రభుత్వం ఎంతోకృషి చేస్తుందని ఆయన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయురాలు నాగరాణి మేడం మాట్లాడుతూ విద్యా కమిటీ విధానం ఉపయోగ కరంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి విద్యా కమిటీ యాజమాన్యాల ద్వారా పాఠశాల విద్యను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని గ్రామీణ ప్రాంతాల బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ బిడ్డలకు ఉన్నత విద్యా విధానాన్ని అవలంబించే విధానంలో భవిష్యత్తులో విద్యార్థుల తల్లి తండ్రులు వారి కుటుంబ సభ్యులు విద్యార్థులను విద్య ద్వార ప్రతి కుటుంబంలో విద్యా వంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ వద్దేపోగు లైసమ్మ ముఖ్యఅతిథి గా పాల్గొని గ్రామ అభివృద్ధికి కావలసిన వనరులు,అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ప్రస్తుత విద్యా కమిటీ చైర్మన్ ఒద్దెపోగు ఆగస్టీన్, కార్యమంలో టీడీపి ఎస్ సి సెల్ జిల్లా కార్యదర్శి ఒద్దెపోగు సత్యం సామాజిక కార్యకర్త కొర్రపాటి బద్రీనాథ్, ఓ.రాజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా తెల్లపాడ్డు యస్సీ కాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నాగరాణి మేడం మాట్లాడుతూ విద్యార్థుల భవిషత్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని విద్యతోనే సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లోఅభివృద్ధిచెందాలని, ప్రతి ఒక్కరూ బడి ఈడు పిల్లలు,తమ బిడ్డలకు చదువు పట్ల ఆసక్తి కలిగించి పాఠశాల లో చేర్పించాల్సిన ఎంతైనా ఉందని తెలియా జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ సందరరేగా సహాబంతి భోజనం ఏర్పాట్లు చేయడమైనది.గ్రామ ప్రజలు యువత,మహిళలు పురుషులు పాల్గొన్నారు.



## దేవనకొండ జెడ్పి స్కూల్ లో నిర్వహించిన మెగా పీటీఎం లో పాల్గొన్న ఎంపీ నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ జెడ్పి హై స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా. ఎంపీ పాఠశాలలోని తరగతి గధులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు... చదువు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించిన ఆయన సమాజంలో చదువుకున్న వారికే గౌరవ మర్యాదలు ఉంటాయన్నారు... అనంతరం ఆయన తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని నాశనం చేసిందని ఆరోపించారు.. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేసిందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకోచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు... ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలాల్లో కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు సౌకర్యాలు కలిపిస్తుందన్నారు...ఇక తల్లితండ్రులు సైతం ఎప్పటికప్పుడు తమ పిల్లలు చదువుల పై ఆరా తీస్తూ ఉండాలన్న ఎంపీ, చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆర్టీసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, ఎంపీడివో జ్యోతి, ఎంఆర్ఓ రామాంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్ నజీర్ అహమ్మద్, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు...

## సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి ఆకస్మిక తనిఖీ



**సి బెళగల్ పల్లె వెలుగు జూలై10** సి. బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లొ జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందరమేుగా ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 11 వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకొంటున్నామని అందులోభాగంగా ఈ సంవత్సరం " ప్రణాళికబద్ధమైన మాతృత్వం కోసం గరధారణ మధ్య ఆరోగ్యాకరమైన సమయం మరియు అనంతరం అను నినాదంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లి కావడానికి సరియైన వయస్సు స్త్రీ వయస్సు 18సంవత్సరములు, పురుషుని వయస్సు 21 సంవత్సరములుగా నిర్దేశించినట్లు తెలిపారు. తల్లి కావడానికి సరియైన వయస్సు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యాంగా ఉన్నప్పుడు మాత్రమే గరధారణ కు అనుకూలమని తెలిపారు.తల్లీ మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భదారణ మరియు బిడ్డకు బిడ్డకు మద్య అంతరం అను నినాదంతో అవగావానకార్యక్రవమాలుఅంతటానిర్వవిాంచాలనిని బ్బందినిఆదేశించారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్. మిథున్ కుమార్ రెడ్డి, సామజిక ఆరోగ్య అధికారి ప్రభావతి ఆరోగ్య కార్యకర్తఅరుణ కుమారి ఆశా కార్యకర్తలు మరియు ప్రా జెక్షనిస్టునిస్ట్ ఖలీల్ , పాల్గొన్నారు.

## ఘనంగా మెగా టీచర్స్ కార్యక్రమం:

### కేజీబీవీ-ప్రిన్సిపల్ జ్యోతి:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు-** గురువారం నాడు స్థానిక కేజీబీవీ పాఠశాల యందు ప్రిన్సిపల్ జ్యోతి మేడం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.డి. సారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా పి.డి. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నేడు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశము నిర్వహిస్తున్నారని సుమారు 49వేల 500 పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము విద్యార్థుల అభివృద్ధి, భవిష్యత్తు కొరకు వేదిక కాగలదని తెలిపారు. పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకునేందుకు పేటీఎం హర్షించదగ్గ విషయం అన్నారు . ఈ కార్యక్రమం వలన విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్యన ఒక బంధం ఏర్పడుతుందని తెలిపారు తదనంతరము ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప మాట్లాడారు. పిల్లలు ఎలా చదువుతున్నారు ఎక్కడ వెనకబడి ఉన్నారు ఎలా ముందుకు తీసుకుపోవాలి అనే విషయం గురించి తెలుసు కోవడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమాఎకమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం కింద కేజీబీవీ పాఠశాలలో అనేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కంటి వెలుగు కార్యక్రమము పోషకాహార లోపం రక్తహీనత పరిసరాల పరిశుభ్రత మెనెస్ట్రల్ హైజిన్, మరియు యుక్త వయసులో వచ్చే మార్పులను గురించి ప్రతి గురువారము స్కూల్ హెల్త్ డే నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతి బిడ్డకు ఫలితాలను మెరుగుపరచడానికి ఈ సమావేశము ఒక వేదిక అవుతుందని తెలిపారు. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడే అవకాశం కలిగినందుకు ధన్యవాదములు తెలిపారు . ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు మరియు ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**-మండల పరిధిలో గోవిందపల్లి గ్రామంలోని గురువారం నాడు- ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు జరిగిన తల్లిదండ్రుల సమావేశం ఈ నెల 10వ తేదీన సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంగ దాసరి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, నాగి రెడ్డి,సుబ్బారెడ్డి,నాగేశ్వర రెడ్డి, తిరుపతిరెడ్డి, నరసింహారెడ్డి, మరియు మరికొంతమంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందరరేగా గంగ దాసరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పెంపకం గురించి విద్యార్థుల భవిష్యత్తు గురించి తెలియజేశారు . పిల్లల భవిష్య త్తుకు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థి నిలు విద్యార్థులు తల్లిదండ్రు లు పాల్గొన్నారు. అనంతరం భోజనం, స్వీట్ల సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే వేడుకలు:

### అంబరాన్ని తాకిన సంబరాలు ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు:



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** మండల.కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షురాలు తహేర అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ అండ్ టీచర్స్ డే వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు సమాజాన్ని ఉద్దేశించి పాడిన పాటలు సైబర్ క్రైమ్ గురించి వివరించిన సూచనలు దేశ భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్లో అంగరంగ వైభవంగా జరిగిన టీచర్స్ అండ్ పేరెంట్స్ డే వేడుకలకు తాసిల్దార్ విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందరరేగా గుడి లాంటిబడిని అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తుల అందరిదని సరస్వతీ నిలయంలో విద్యను అభ్యసించే ప్రతి చిన్నారికి విలువలతో కూడిన విద్యాభ్యాసాన్ని అందించడం తమ బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు తెలిపారు పలువురు ప్రముఖులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందించిన ఉపన్యాసం చిన్నారుల్లో స్ఫూర్తినింపాయి తాసిల్దార్ మరియు ఎస్ఎంసి చైర్మన్ తహేరా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు విలువైన పచ్చని మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు బాల బాలికలకు అతిథులకు ఆతిథ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ముఖ్య అతిధులు ప్రముఖులు అబు బాకర్ సిద్ధిక్ బి ఎండి రఫీ గౌండ యూనిస్ భాస, ఇబ్రహీం ఖాన్, షరీఫ్ ఖాన్, ఇతర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఏడాది సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందరరేగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు విద్యార్థులు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పెన్షన్లు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏడాది కాలంలోనే ప్రజా రంజకంగా నిర్వహించడం జరిగిందన్నారు. వీరారెడ్డిపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు గ్రామ నాయకుడు కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కరు?డు కడప జిల్లాలలో2 లక్ష/ల ఎకరాలు ఉంటే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మాత్రం కేవలం ఒక్క నియోజకవర్గంలోనే లక్ష్య ఎకరాలకు పైగా కేసీ కెనాల్ ఆయకట్టు ఉన్నదని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఘనత భూమా కుటుంబానిదే అని వైసిపి మాటలు నమ్మే పరిస్థితిలో జనం లేరని అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి అధికారులు మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి- మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, సూరా రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య, సిరిగిరి రాంభూపాల్ రెడ్డి, శకుంతలమ్మ, జయ భారత రెడ్డి, బూసి రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద

### శ్రీశైలం జలాశయం నీటిమట్టం 882 అడుగులు



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్** కృష? ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నీటి ప్రవాహం వలన శ్రీశైలం జలాశయ నీటిమట్టం 882 అడుగుల చేరగా పూర్తిస్థాయి 885 అడుగులు. గురువారము సాయంత్రం 6 గంటలకు జూరాల నుండి 1,08,960 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 51, 883 క్యూసెక్కులు కలిపి 1,60, 843 క్యూ సెక్కుల నీరు చేరుతున్నాయి. అదే సమయానికి తెలంగాణ పరిధిలోని భూగరేజల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటల్లో 34,886 క్యూసెక్కుల నీటితో 17.117 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 32,054 క్యూ సెక్కులన్నిటితో 17.3 25 విద్యుత్ ఉత్పత్తిని చేశారు. అలాగే అదే సమయానికి 3 రేడియల్ క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తు ఎత్తి దిగువ నాగార్జునసాగర్కు 81,195 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులర్ 20,000,మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కు 16,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రెండు విద్యుత్తు కేంద్రాల నుండి మూడు గేట్ల ద్వారా దిగువసాగర్ కు 1, 48,747 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూడు గేట్ల ద్వారా, విద్యుత్ ఉత్పాదన నుండి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి 1,70, 347 క్యూసెక్కుల నీటిని జలాశయము నుండి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయములో నీటి నిల్వ సామర్థ్యం 203.4290 టీఎంసీలు. పూర్తి స్థాయి టీఎంసీలు 215.80 టీఎంసీలు.

## మెగా పేరెంట్స్ డే ఏపీ ట్రైబర్ వెలేఫర్ రెసిడెన్షియల్ స్కూల్లో విజయవంతం.



**కడప జిల్లా పోరుమామిళ్ల మండలం జులై 10 పల్లె వెలుగు** పోరుమామిళ్ల ఏ పి టి డబ్ల్యూ ఆర్ బాయ్స్ స్కూల్ నందు ఈరోజు తల్లిదండ్రుల పండుగను విజయవంతం చేయడం జరిగింది. తల్లిదండ్రులకు ఆటల పోటీలు పెట్టి వారిని ఉత్తేజపరచడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా రంగసముద్రం ఎంపీటీసీ కల్వకురి రమణ మరియు వారి సిబ్బంది పాల్గొని తల్లిదండ్రులకు మంచి సందేశాన్ని ఇచ్చారు. స్కూల్ పిఈ టి.టీచర్ అనిల్ వారికి ఎక్కువ ఉత్తేజ పరచడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ పొన్నూరి శామ్యూల్ జోబ్ మరియు తెలుగు టీచర్ రమణ. హిందీ టీచర్ స్వర?లత ఇంగ్లీష్. జయరాజ్ మ్యాస్. సురేష్ సోషల్ లోకనాథ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ బాలయ్య. ఏఎన్ఎం రాజేశ్వరి. మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యతో బంగారు భవిష్యత్తు



**సి బెళగల్ పల్లె వెలుగు జూలై 10** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది పాఠశాల విద్య అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు గురువారం సి.బెళగల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వైపుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహముతో ఎక్కడ ఏ ఒడిదుడుకులు లేకుండా చదువులో ముందుకు సాగాలన్నారు పాఠశాలలో సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు తదనంతరం మొక్కలు నాటి నీరు పోశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఎంపిటిసి ఈరన్న గౌడ్ సొసైటీ చైర్మన్ చిన్న తిమ్మప్ప ఎంపీపీ బొంతల మునెప్ప తాసిల్దార్ వెంకటలక్ష్మి ఎంపీడీవో రాణమ్మ ఎంఈఓ 1 జ్యోతి ఎంఈఓ 2 ఆదం భాష పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఏపీ మోడల్ స్కూల్ లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం .





### మాజీ జెడ్పిటిసి యమా గుర్రప్ప. (రాయల్ )

**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ డే కార్యక్రమాని కి మాజీ జెడ్పిటిసి యామగురప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఆయనకు స్వాగతం సుస్వాగ తం పలికారు. గురువారం ఏర్పాటు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు - తల్లికి వందనం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాల నందు మధ్యాహ్నం నాణ్యమైన భోజన పథకం ఏర్పాటు ఏర్పాటుచేశారు.ప్రతి విద్యార్థి విద్యార్థులు ఉన్నత చదువు చదివి మంచి పేరు ప్రతిష్టలు తల్లిదండ్రులకు మరియు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్ ఉద్యోగాలను ద ృష్టిలో పెట్టుకొని, కష్టపడి చదివి అలా ఉన్నత స్థాయిలోకి ప్రతి విద్యార్థి చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచిం చారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ఏపీ మోడల్ స్కూల్ కు చేసిన అభివ ృద్ధిని గురించి ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం అనంతరం మాజీ జెడ్పిటిసి యమ గురప్ప ను పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు భోజన వసతి ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## మూడవ బ్యాచ్ బిఎల్ ఓలకు శిక్షణ తరగతులు

### కె.ఆంజనేయులు,కల్లూరు తహసీల్దార్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా,కల్లూరు మండలం 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్ ఓ ఆదేశాల మేరకు కల్లూరు మండలం ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం మూడవ బ్యాచ్ 50మంది బిఎల్ ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ తరగతులకు కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులు హాజరై మాట్లాడారు.ఈ శిక్షణ తరగతులు జులై,8వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఐదు బ్యాచ్ లుగా కొనసాగుతుందని అన్నారుఅనంతరం ఆన్ లైన్ లో అస్సెస్మెంట్ పరీక్ష నిర్వహించి,సంబంధిత 50మంది బిఎల్ ఓలకు సర్టిఫికెట్ లు మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విషు?ప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, సూపర్ వైజర్ లు,బిఎల్ ఓలు పాల్గొన్నారు



## తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం

### బడి వైపు ఒక అడుగు మండల అధ్యక్షులు కాసిం వలి



**నందవరం పల్లె వెలుగు జూలై 10** నందవరం మండలంలో మాచాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమి కో న్నంత పాఠశాల నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి మండల అధ్యక్షులు కాసిం వలి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా పలువురు ఉపాధ్యాయులను మండల అధ్యక్షులు కాసిం వలి , కి సన్మాన సభ చేశారు . విద్యార్థుల బంగార భవిష్యత్ కోసం క ృషిచేస్తున్నారంటూ కొనియాడారు. అదేవిధంగా విద్యార్థులకు బ్యాక్స్ బట్టలు బెల్టు నోట్ బుక్స్ ప్లేట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసిం వలి, బడే సాబ్ వలి , మాబు, రెడ్డి జనసేన నాయకులు ఎల్లప్ప పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మనిషికి నిజమైన గౌరవం ఇచ్చేది చదివేమోమిన్ షబానా



**ఆత్మకూరు ప్రతినిధి:: జులై 10 (పల్లె వెలుగు)** సీఎం నారా చంద్రబాబునాయుడు చేపట్టిన చదువుల పండగ మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో భాగంగా మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని డిపౌల్ ప్రైమరీ పాఠశాలలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన బిజెపి మోర్చా నాయకురాలు మోమిన్ షబానా.పిల్లల చదువుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు వచ్చేలాగా చేశారని మోమిన్ షబానా తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మ ఒడి పడేదని,ఇప్పుడు తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ వస్తుందని తెలిపారు...పిల్లలు డ్రగ్స్ బారినపడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని. ఆడపిల్లలకు మరియు మగ పిల్లలకు తెలియజేస్తూ పిల్లల తల్లిదండ్రులకు పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు ఏం చేస్తున్నారు అన్నది తల్లిదండ్రులు గమనించాలని పిల్లలతో మీరు గడపకుంటే వారికి వేరే ఆలోచనలు వచ్చి చెడు మార్గాన పోతారని తెలిపినమోమిన్ షబానా . ఈ కార్యక్రమంలో మోమిన్ షబానా తో పాటు పాఠశాల హెడ్ మిస్సెస్ సిస్టర్ నిమ్మీ, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గురు పౌర?మి సందర్భంగా నేడు ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయి స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించడంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాల్గొనడం జరిగింది.





## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి జూలై 10 పల్లె వెలుగు ప్రతినిధి:** మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్,బీజేపీ నాయకులు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కటంగూరి రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కాగా పార్టీలో చేరిన వారిలో దూడపాక కొమురయ్య, సరిగొమ్ముల సమ్మయ్య, సరిగొమ్ముల రాజేశం, గడ్డం సారయ్య ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ చేరినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భూపాలపల్లిలో నియోజకవర్గంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలి.

### జేబుకు నల్ల రిబ్బన్లతో బీసీ నాయకుల నిరసన.



**మంచిర్యాల బ్యూరో జూలై 10, పల్లె వెలుగు** ఈరోజు మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బిసి కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జేబుకు నల్ల రిబ్బన్ లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 ఏళ్ళు అధికారంలో ఉండి బిసి కార్పొరేషన్ రుణాలు విడుదల చేసిన పాపాన పోలేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు అవుతుంది రుణాలు విడుదల చేస్తున్నాం దరఖాస్తు చేసుకోండి అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, దరఖాస్తు చేసుకొని రెండు నెలలు గడుస్తున్న సబ్సిడీ రుణాలు ఊసే లేకపోవడం బాధాకరం. ఎంతో ఆశతో నిరుద్యోగ బిసి యువత స్వయం ఉపాధి కై దరఖాస్తు చేసుకొని రెండు నెలల కాలం అవుతున్న సబ్సిడీ రుణాలు విడుదల చేసిన దాఖలాలు లేవని, ఇప్పటికైనా బీసీ నిరుద్యోగ యువతకు రుణాలు విడుదల చేసి కాంగ్రెస్ పార్టీ బీసీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగ యువతతో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపురి భీంసేన్, కీర్తి భిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, ఆరెందుల రాజేశం, లక్ష్మీనారాయణ, అంకం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సియం రేవంత్ రెడ్డి తో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదు.

### ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్.



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 10, పల్లె వెలుగు** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ముఖ్యమంత్రితో చర్చిస్తామంటూ మూడు రోజుల క్రితం కేటీఆర్ కొంతమంది అనుచరులతో హైదరాబాదులోని ప్రెస్ క్లబ్ లో హంగామా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ బీఆర్ఎస్ నాయకులు వాస్తవ విరుద్ధమైన ప్రగాల్భాలు పలుకుతున్నారనీ, వారి పదేళ్ల పాలనలో రైతు వ్యతిరేక విధానాలను అవలభించడం వల్లనే గత ఎన్నికల్లో ఓడిపోయారని వారి పాలన కాలంలోనే రైతులకు బేడీలు వేసిన విషయం మర్చిపోయారా. అని ఎద్దేవ చేశారు వరి వేస్తే ఉరి అని స్వయంగా కేసీఆర్ ప్రకటించిన విషయం మర్చిపోయారా అని వారు ప్రశ్నించారు. రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దేనని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలోనే చేసి చూపిస్తుందన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ పిచ్చి మాటలు మానుకోవాలని హితవుపలికారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం

### విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 10** ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సత్కరించి అభినందించారు. విద్యార్థుల బంగార భవిష్యత్ కోసం క ృషిచేస్తున్నారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ %ట% అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, ఎమ్మిగనూరు టౌన్ సీఐ శ్రీనివాసులు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు మాచాని మహేష్, వార్డు అధ్యక్షుడు మహేంద్ర బాబు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నాయకులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల దీక్షకు ఎల్లేని మద్దతు...



**కొల్లాపూర్ (పల్లె వెలుగు దినపత్రిక)** కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో గత నెల 25 నుంచి నియోజవర్గం లోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి ఈ సందర‌రేగా ఈ యొక్క కార్యక్రమం లో పాల్గోని సంఘీభావం తెలుపుతూ మద్దత్తు ప్రకటించారు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ ఎల్లేని సుధాకర్ రావు గారు..బి అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులను ఏ విధంగా మోసం చేసిందో ఈ ప్రభుత్వం కూడా అంతకు మించి మోసం చేస్తుందని వారు తెలిపారు..బిజర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కావాలని దీక్షలు చేస్తున్న జర్నలిస్టుల పట్ల మంత్రి జూపల్లి కృషా?రావు గారు చిన్నచూపు చూస్తున్నారని బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు 16 రోజుల నుంచి దీక్షలు చేస్తున్న జర్నలిస్టులను కనీసం వారి సమస్యను తెలుసుకోకుండా అక్కస్సుతో వారిని ఒక పార్టీ కీ అంటగట్టడం సిగ్గు చేటని విమర్శించారు.కొల్లాపూర్ నియోజక వర్గం లో పలుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన జూపల్లి కృషా?రావు గారు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య వైఖరి మనకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా జూపల్లిని హెచ్చరించారు ఎల్లేని..బి కొల్లాపూర్ పట్టణంలోని బొంగరాల మిట్ట వద్ద సర్వే నెంబర్ 72 లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ ప్రొసిడింగ్ వచ్చినా అమలు చేయలేదంటే మంత్రి చేతగానితనంగా భావించవలసి వస్తుందన్నారు.బి

రెండు రోజుల లోపు జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయకుంటే బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యచరణకు దిగుతాం అని తర్వాత జరిగే పరిణామలకు మీరే బాధ్యత వహించాలని మంత్రి జూపల్లిని హెచ్చరించిన ఎల్లేనిబి ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.బి

## “ బుద్ధునితో నా ప్రయాణం”నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో జూలై 10, పల్లె వెలుగు** అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించనున్న “బుద్ధునితో నా ప్రయాణం” నాటకాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో నాటకం నిర్వాహకులు కూన రవి, దాసరి వెంకటరమణ లతో కలిసి నాటకం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర‌రేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ నెల 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ భవనం పైన గల శుభం కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనున్న బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శనను ప్రజలు, మేధావులు, బౌద్ధ వాదులు అందరూ తిలకించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటకం నిర్వాహకులు సంకె శ్రీనివాస్, గొట్టె కుమార్, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల దురహంకారుల దాడులను అరికట్టాలి!



### ఉత్తర ప్రదేశ్ లో యాదవ సోదరులపై జరిగిన దాడిని బీసీ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తున్నది! మంచిర్యాలలో ప్లకార్డులతో బీసీ సంఘాల నిరసన ప్రదర్శన.

**మంచిర్యాల బ్యూరో జులై 10, పల్లె వెలుగు** ఉత్తరప్రదేశ్లో బీసీలు బలహీన వర్గాలపై అగ్రకుల దురహంకారులు జరుపుతున్న దాడులను అరికట్టాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం రోజున వివిధ బీసీ సంఘాల నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఇటావా జిల్లాలో జూన్ 22న.. బీసీ బిడ్డలైన ఇద్దరు యాదవులు భాగవత కథ చెప్పడాన్ని అడ్డుకున్న అగ్రవరా?లు, ఆ ఇద్దరికీ గుండు కొట్టించి అవమానించడాన్ని దేశ ప్రజలందరూ ఖండించాలని వారు పేర్కొన్నారు. కథా వాచక వృత్తి మా బ్రాహ్మణులే చేయాలి.. తక్కువ కులపోల్లు మీరెలా చేస్తారంటూ.. ఆ కుల దురహంకారులు బీసీ బిడ్డలపై జులుం చేశారని వారు తెలిపారు. గ్రామంలోని బ్రాహ్మణులందరి కాళ్లు మొక్కించడంతో పాటు, ఒక అగ్రకుల స్త్రీ మూత్రం సేకరించి యాదవుల తలలపై చల్లడం హేయమైన చర్య అని వారు అన్నారు. ఉత్తరప్రదేశ్లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అగ్రవరా?లకు కొమ్ముకాస్తూ బీసీ వర్గాలపై జరుగుతున్న దాడుల విషయంలో సరైన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి గద్దె మీద కూర్చున్న ఆదిత్యనాథ్.. రాజ్యాంగం ప్రకారమే నడుచుకోవాలని, మతశాస్త్రాల ప్రకారం కాదని వారు హితవు పలికారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులో కొచ్చి 75 ఏళ్లు దాటుతున్నా.. ఇంకా మనువాదం సమసి పోలేదని వారు తెలియజేశారు. పూలే అంబేద్కర్లు జన్మించిన ఈ గడ్డపై అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అమలవుతుందని వారు పేర్కొన్నారు. మనుస్మృతికి ఈ గడ్డపై స్థానం లేదని అగ్రకుల దురహంకారులు ఇకనైనా గుర్తించాలని వారు హెచ్చరించారు. పౌరోహిత్యం, భాగవత గాథలు ఒక కులం సొత్తు కాదని, హిందువులందరికీ సమాన హక్కులు ఉంటాయని వారు తెలిపారు. బీసీ బహుజన వర్గాల ప్రజలు బహుజన ఆత్మాభిమానంతో మెలగడం ద్వారానే కులదురహంకార శక్తులను మట్టి కరిపించగలమని వారు పిలుపునిచ్చారు. పూలే అంబేద్కర్లు అందించిన స్వాభిమాన సంస్కృతిని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావులు ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సింగరేణి ఐక్యవేదిక నాయకులు నీరటి రాజన్న, సామాజిక ఉద్యమ నాయకులు మోతె రామదాసు, తిరుపతి రెడ్డి, చిట్టవేన రాజు, రమేష్ బాబు, రాధేశ్యాం, శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు.

## “నాగర్‌కర్నూల్ కు మెడికల్ కళాశాల రావడం అనేది ఒక కళ “




**నాగర్ కర్నూల్ (పల్లెవెలుగు దినపత్రిక)** “నాగర్‌కర్నూల్ ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం అ కళను సాకారం చేసింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు,మాజీ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి గారు మాత్రమే “ ఎప్పుడైనా సరే పట్టుదల ఉన్న నాయకుడు ప్రజల కలలు నెరవేర్చగలాగుతాడు అనే దానికి నిదర్శనం మర్రి జనార్ధన్ రెడ్డి గారు మర్రి జనార్ధన్ రెడ్డి గారు మెడికల్ కళాశాల కోసం పోరాడిన ఆదర్శ నాయకుడు,ఆయన పట్టుదల,ఆయన కృషి,ఆయన శ్రమను మాత్రం నాగర్ కర్నూల్ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారు

## వలి బాబాని పరామర్శించిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్.



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జులై 10 :** ఏటురూ నాగారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి వలి బాబా గారి తండ్రి జలీల్ ఖాన్ గారు మరణించారు.ఈరోజు వలి బాబా గారిని ఆయన నివాసంలో ఏటూరు నాగారం మండలాన్నికి చెందిన పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. జలీల్ ఖాన్ గారు మృదు స్వభావి చాలా మంచి మనస్సు కలిగిన వారు అని అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా మరణించడం దిగ్భ్రాంతికి గురి చేసింది అని చింతిస్తూ ఈ రోజు జలీల్ ఖాన్ గారు భౌతికంగా మన మధ్య లేకపోవడం ఎంతో బాధ కలిగించింది అని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వలి బాబా గారికి మరియు ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉంటూ మనోధైర్యం అందించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ సందర‌రేగా వలి బాబా గారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గోవింద్ నాయక్ తో పాటు మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ గారు,జిల్లా పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు,జిల్లా మైనార్టీ నాయకులు ఖాజా పాషా,కుమ్మరి చంద్ర బాబు,బైకని ఓదెలు గార్లు మరియు ఇతర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమావేశం సి ఆర్ పి బాలాజీ



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూలై 10 కుప్పం** : కుప్పం నియోజకవర్గం, మల్లనూరు పంచాయతీ టి సదమూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. సి ఆర్ పి బాలాజీ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులను వివరిస్తూ, విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉన్నతమైందన్నారు. అలాగే పేద కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తులను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ బాలాజీ, టి సదమూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే చెప్పడం కాదు.. చేసి చూపించేదే కూటమి ప్రభుత్వం, సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,



**ఆత్మకూరు జులై 10 పల్లె వెలుగు** అభివృద్ధి అంటూ డబ్బాలు కొట్టుకుంటూ చెప్పడం వైసిపి ప్రభుత్వాన్నిదైతే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించేది కూటమి ప్రభుత్వమని శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు, గురువారం సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరానగర్ లో ఎమ్మెల్యే బుడ్డ పర్యటించారు, ఎమ్మెల్యేకు ఇందిరా నగరిలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పుష్ప గుచ్చాలు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు, ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధిపై వివరిస్తూ వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ సందర‌రేగా ఎమ్మెల్యే బుడ్డ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి ఓటు వేయించుకొని నట్టేట ముంచడం తమ నైజం కాదని అది ఒక్క వైసీపీకే దక్కుతుందన్నారు, కాగితాలకే పరిమితమైన అభివృద్ధి చేసి గొప్పలు చెప్పుకోవడం మాకు జాతకాదని, అభివృద్ధి అంటే చేసి చూపించడమే పూట ప్రభుత్వం నైజమన్నారు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అందిస్తూ సుపరిపాలనతో ముందుకు సాగుతున్నామని అన్నారు , నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఏడాదిలోనే సుపరిపాలన అందించి ప్రజల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నామని ధీమ వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, నాయకులు సుబ్బరాజు, పెద్దన్న,నరసింహులు, ప్రదీప్,రవి,ఉమాదేవి, శిరీష, సరోజ, జనసేన నాయకులు శ్రీరాములు, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కడ్తాల్ (పల్లె వెలుగు దినపత్రిక)** ఈ రోజు కడ్తాల్ మండల పరిధిలోని మద్దెల కుంట తాండ నూన్యావత్ దేవలా నాయక్ గారు పరమపదించారులి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక లిసహాయం చేసిన మాజీ. ఎమ్మెల్యే శ్రీ జైపాల్ యాదవ్

గారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గోపాల్ ,వసంత,చంద్ర మౌళి మాజీ సర్పంచులు %శ్రీఅ% రెడ్డి,కషా? నాయక్, తాండ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడానికి విచ్చేయుచున్న రాష్ట మంత్రుల పర్యటన

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి పల్లె వెలుగు దినపత్రిక** నేడు తేదీ 11-7-2025 శుక్రవారంలిరోజు ఉదయం 9:30 గంటలకు మాడుగుల మండల కేంద్రంలో కోనాపూర్ నుండి మాడుగుల వెళ్ళే డబుల్ రోడ్డు, మరియు మాడుగుల నుండి దేవరకొండ వెళ్లే డబల్ రోడ్డు, వెల్దండ, నుండి శిరిసనగండ్ల వెళ్లే డబల్ రోడ్డు, కోట్ర ఎక్స్ రోడ్ నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్డు వరకు డబల్ రోడ్డు, కోట్ర ఎక్స్ రోడ్ నుండి కల్వకుర్తి వెళ్లే నాలుగు లైన్ల రోడ్డు, మరియు నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ, కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, జూపల్లి కృషా?రావు గారు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు, స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారు, విచ్చేయు చున్నారు ..కావున మండలంలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా నాయకులు,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు,నాయకులు, యూత్ కాంగ్రెస్ మరియు %చీూఖ×% నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి...

# జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**-పి4 ఫోర్ మోడల్ సర్వే పగడ్బందీగా చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ జి . రాజకుమారి**

నంద్యాల (ప్రతినిధి. జూలై 10 . పల్లె వెలుగు ):జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక ద ృష్టి సారించి అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి స్వరా?ంధ్ర పి-4, ప్రజా సానుకూల అవగాహన, సీజనల్ వ్యాధులు, సంక్షేమ వసతి గ ృహాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జేసిలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. నంద్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి సి. విష్ణు? చరణ్, డిఆర్ఓ రాము నాయక్ విసీ లో పాల్గొన్నారు.విసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... వర్షాకాలంలో అంటివ్యాధులు ప్రబలకుండా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా వసతి గ ృహాలలో హాస్టల్ వార్డెన్ లు పారిశుద్ధంపై ప్రత్యేక ద ృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్, బేతంచెర్ల, మండలాలలో పారిశుద్ధంపై వ్యతిరేక వార్తలు వస్తున్నాయని వీటిపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందని పి-4 మోడల్ సర్వే గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే మార్గదర్శులను గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు క ృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ అంశాల గురించి కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ వీడియో కానారేన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

**ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామ పెద్దలు**



శిరివెళ్ళ :-( పల్లె వెలుగు సిరివెళ్లమండల పరిధిలో గోవిందపల్లి గ్రామంలోని గురువారం నాడు- ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు జరిగిన తల్లిదండ్రుల సమావేశం ఈ నెల 10వ తేదీన సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంగ దాసరి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, నాగి రెడ్డి,సుబ్బారెడ్డి,నాగేశ్వర రెడ్డి, తిరుపతిరెడ్డి, నరసింహారెడ్డి, మరియు మరికొంతమంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందరరేగా గంగ దాసరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పెంపకం గురించి విద్యార్థుల భవిష్యత్తు గురించి తెలియజేశారు . పిల్లల భవిష్య త్తుకు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థి నిలు విద్యార్థులు తల్లిదండ్రు లు పాల్గొన్నారు. అనంతరం భోజనం, స్వీట్ల సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# జూలై 14న జాబ్ మేళా

**ఈ నెల 14 వ తేదీన జాబ్ మేలాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



నూజివీడుచీఫ్ బ్యూరో,జులై,10 పల్లె వెలుగు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ, మంత్రివర్యులు కొలుసు పార్థ సారది, ఏలూరు పార్లమెంటుసభ్యులు పుట్టా మహేష్ యాదవ్ వారి సహకారంతో ఈ నెల అనగా జూలై 14 వ తేదీన ఏలూరు సి, ఆర్, ఆర్, కళాశాల నందు జరుగు జాబ్ మేళాను తెలుగుదేశం కూటమి నాయకులు కార్యకర్తలు సమన్వాయముతో పనిచేసి జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగులను పెద్దఎత్తున తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు, అనగా ఇప్పటికే డిగ్రీ పూర్తి ఐనవారు డిగ్రీ చదువు తున్నవారు,ఇతర చదువులు చదుతున్న వారికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గ ృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు, ఈ మేళాలో 36 కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటున్నారని, అలాగే సుమారు 225 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని. ఈ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, (డి/బి/ఏమ్) ఫార్మసీ, పి.జి, బి.టెక్ వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం%××% వయసు గల వారు అర్హులని ఆయన తెలిపారు. ఉదయం 9గంటలనుండి సాయంత్రం 7 గంటల వరకూ జరుగునని ఈ సదావకాసన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని మీ జీవితానికి బంగారు బాట వేసుకివాలని పిలుపునిచ్చారు, ఇతర వివరాలకు (9988853335 - టోల్ ఫ్రీ) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా మరియు సర్టిఫికెట్స్ జీరాక్స్ తో హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు తెలుగుదేశం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలలలో, కాలేజీలలో ఘనంగా మెగా పేరెంట్స్ , టీచర్స్ సమ్మేళనం

పాములపాడు జులై 10 ( పల్లె వెలుగు :- పాములపాడు మండలంలోని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో, ఏపీ మోడల్ స్కూల్ లో, వివేకానంద విద్యా విహార్ హై స్కూల్లో, వేంపెంట ఎస్టి ప్రాథమిక పాఠశాలలో, అన్ని ప్రభుత్వ- ప్రైవేట్ పాఠశాలలలో, ప్రిన్సిపాల్ ల, హెచ్ఎం ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల (మెగా పేరెంట్స్ -టీచర్స్ మీటింగ్) సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, ఎంఈఓ-2 సుభాషిణి దేవి, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, ఆర్ఎస్సార్.గోపాల్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్- జి. సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్-వి. ఎం.వెంకటేశ్వర్లు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్- రాజ్యలక్ష్మి, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, ఎంఈఓ-2-సుభాషిని దేవి, వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ ఆర్ ఎస్ ఆర్. గోపాల్, కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు నరసన్న గౌడ్ లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థితల్లి బ్యాంకు అకౌంట్లో రూ.15000/- (పదహేను వేల రూపాయలు) ఈ రోజు జమ అవుతాయన్నారు. అదేవిధంగా కళాశాలలలో, పాఠశాలలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి టెక్స్ట్ బుక్స్, నోట్సు, బ్యాగులు, మరియు పూర్తి మెటీరియల్ ఉచితంగా అందజేస్తూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారం భోజన సదుపాయం కల్పించడం జరుగుతున్నది అన్నారు. పైన చెప్పిన వన్నీ ఈ కళాశాలలలో, పాఠశాలలలో అమలు జరుగుతుండడం వలన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వక్తలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు, పురుషులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు 'బహుమతులు' అందచేయడం జరిగింది. అలాగే కాలేజీలలో, పాఠశాలలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల, తల్లిదండ్రులతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, జూనియర్ కళాశాలలో, ఆవరణంలో మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోయడం జరిగింది. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అతిథులకు, మీడియా మిత్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన తల్లులకు వారి పిల్లలు పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. చాలా ఆనందకరమైన వాతావరణంలో చాలా సంతోషంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఎన్ఆర్ఈజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ, ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, పిఈటి-కే.సాయి క ృష్ణ?, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పిఈటి- కళ్యాణి, కళాశాల చైర్మన్ నరసన్న గౌడ్, కళాశాల వైస్ చైర్మన్ విశ్వేశ్వర్,




ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఏ.హేమలత (తెలుగు),డీకే.ఈశ్వర్ (ఫిజిక్స్),కె.రాజు (కెమిస్ట్రీ), వి.అశోక్ రత్నం (హిస్టరీ),ఈ.రవీంద్ర (బాటనీ), సి.భాగ్యలక్ష్మి (మాథ్స్), ఈ.భాగ్యమ్మ (జువాలజీ),ఆర్.రత్నప్రభ (ఇంగ్లీష్), ఎన్.లక్ష్మన్న (కామర్స్),కె.విజయభాస్కర్ (ఎకనామిక్స్), ఆర్.రామ తులసమ్మ (రికార్డ్ అసిస్టెంట్), కాలేజీల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, అధ్యాపకులు,సిబ్బంది, పాఠశాలల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్ హెచ్ 165 భూసేకరణలో భాగంగా ఉండి మండలం పెద్ద పుల్లేరు రైతుల అభ్యంతరాల పరిష్కారం ..

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



బీమవరం చీఫ్ బ్యూరో జులై 10 పల్లె వెలుగు జాతీయ రహదారి 165 నిర్మాణంలో భాగంగా ఉండి మండలం పెద్ద పుల్లేరు గ్రామం రైతులు లేవనెత్తిన అభ్యంతరాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం జాతీయ రహదారుల అధికారుల సమక్షంలో విచారణ చేపట్టడం జరిగింది. భూసేకరణపై జూన్ 14న అభ్యంతరాలు గడువు ముగియడంతో, ఆ గ్రామం నుండి అందిన ఐదు మంది రైతులు అభ్యంతరాలపై ఈరోజు విచారణ చేపట్టారు. ముఖ్యంగా మూడు అంశాలపై రైతులు అభ్యంతరాలను వ్యక్తపరచగా వీటిని ఎన్.హెచ్ అధికారులు పరిష్కరించేందుకు రైతులకు హామీ ఇవ్వడంతో రైతుల అభ్యంతరాలను ఉపసంహరించుకుని, భూ సేకరణకు ఆమోదం తెలిపారు. చెరువులు, సాగునీటి కాలువలు మధ్య నుండి రహదారి వెళితే ఇరువైపులా అనుసంధానికి డక్ట్ ల ఏర్పాటుకు ఎన్.హెచ్ అధికారులు అంగీకారం తెలిపారు. అలాగే అలైన్మెంట్ ఏ సర్వే నెంబర్ నుండి వెళ్తుంది అనే వివరాలను రైతులు కోరగా, త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అందజేస్తామని తెలిపారు. ఎక్కడైనా అవసరమైన చోట అండర్ పాస్ లు, జంక్షన్లు నిర్మించి ఇవ్వడానికే ఎన్ హెచ్ అధికారులు ఆమోదం తెలిపారు. ఈ విచారణలో ఎన్.హెచ్ ఈఈ సంజీవ నాయుడు, డిఇ శ్రీనివాస్, పెద్ద పుల్లేరు రైతులు, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సిహెచ్ రవికుమార్, పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలే సిపిఐ అజెండా

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలక పక్షాలు విఫలం**




కొత్తపల్లి- పల్లె వెలుగు దేశంలో వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాలే అజెండగా ముందుకు వెళుతుందని అధికారం ఉన్న లేకున్నా ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా ఉంటుందని, అధికారంలోకి వస్తున్న పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజల పక్షాన ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు లు అన్నారు. వారు గురువారం కొత్తపల్లి మండలం మహాసభ మండల కార్యదర్శి వెంకట శివుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్వాతంత్రం కోసం ఏర్పడిన సిపిఐ పార్టీ అనేక ప్రాణ త్యాగాలతో ప్రజల పక్షాన నిలిచిందన్నారు. గూడు గూడు విద్య వైద్యం పేద ప్రజల హక్కుగా రాజ్యాంగం కల్పించిన ఫలాలు అందరికీ అందాలని పోరాటం కొనసాగిస్తుందన్నారు. కొత్తపల్లి మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎర్రజెండా చేతబట్టి పాలక ప్రభుత్వాలకు అధికారులకు ఎదురోడ్డి నిలిచి సమస్య పరిష్కారం కోసం క ృషి చేసిందన్నారు. సిద్దేశ్వరం తీగల వంతెన కాకుండా బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని వారి డిమాండ్ చేశారు.అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు నేరు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. రాబోయే రోజుల్లో పేద ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డోన్లో జరిగే మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అందరూ తరలి రావాలని సహకరించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు సిపిఐ మండల కార్యదర్శి ప్రతాపు మహిళా సమైక్య నాయకురాలు ముర్తు జాబి, రాణమ్మ, భీమ లింగం తిరుపాలు ఆత్మకూరు పట్టణ నాయకులు చాంద్ లల్లు బిసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

కొత్తపల్లి - పల్లె వెలుగు మండలంలోని ఎదురుపాడు, గువ్వలకుంట్ల గ్రామాలలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామ ృత అభిషేకాలు, అర్చనలు, విశేషమైన పూజలు జరిపించారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ మనలో జ్ఞాన జ్యోతిని వెలిగించి ప్రగతిపథంలో నడిపించేవాడు గురువన్నారు. అలాంటి గురువులను ఆరాధించడం కోసమే గురు పౌర?మి జరుపుకుంటారని తెలిపారు. భక్తులు భజనలు, కీర్తనలతో ఆకట్టుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



# అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం.

**యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్.**



కేసముద్రం, జులై 10 పల్లె వెలుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు మంజూరు పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమన్నారు. గత బిఅర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో కేసముద్రం పట్టణ పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ ల సారధ్యంలో కేసముద్రం పట్టణానికి మొదటి విడతలో 89 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు బానోత్ కోదండపాణి, కాంగ్రెస్ నాయకుడు జల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# చలో మహబూబాబాద్ సభను విజయవంతం చేయాలి.

కేసముద్రం, జులై 10( పల్లె వెలుగు : జులై 13న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో మహబూబాబాద్.. పెన్షన్ దారుల సభ ను విజయవంతం చేయాలని పెన్షన్ దారులకు వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు పిలుపునిచ్చారు. కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందక ృష? మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యే సభకు కేసముద్రం మండలం లోని వ ృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. రెండు వేల పెన్షన్ 4 వేలకు పెంచాలని, 4 వేల పెన్షన్ 6 వేల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు మేనిఫెస్టోలో చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇప్పటివరకు కూడా పెన్షన్ పెంచడంలో జాప్యం చేస్తుందని, పెన్షన్ల పెంపు కోసం ప్రజలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు వల్లందాస్ సుధాకర్, వల్లందాస్ సుదర్శన్, వ ృద్ధులు కొమ్ము సంజీవ, కొమ్ము వీరయ్య, ఎస్.కె జానీ, వల్లందాస్ కట్టయ్య, కొమ్ము యాకయ్య, వితంతువులు కొమ్ము సుకన్య, కొమ్ము కమలమ్మ, పందుల ఎల్లమ్మ, కొమ్ము కళమ్మ, కొమ్ము మాధవి, గడ్డం భూలక్ష్మి, ఇసంపల్లి మల్లమ్మ, ఉబ్బపెల్లి సాయమ్మ, జల్లె పద్మ, మందుల మల్లమ్మ, జల్లే మార్త, వల్లందాస్ అమ ృత, గుండేటి సుగుణ, కొమ్ము ముత్తమ్మ, కొమ్ము కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మండల అభివ ృద్ధి టిడిపి తోనే సాధ్యం

**- మండల కన్వీనర్ నారపరెడ్డి**



కొత్తపల్లి - పల్లె వెలుగు : మండల అభివ ృద్ధి టిడిపి తోనే సాధ్యమని మండల కన్వీనర్ నారపు రెడ్డి అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి శ్రీ మాంద్ర శివానందరెడ్డి గారి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే శ్రీ గిత్త జయసూర్య గారి సూచనల మేరకు కొత్తపల్లి మండలంలోని గోకవరం మరియు ఎదురుపాడు జద్దువారిపల్లె 215, 180,181, బూతులలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపు రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్ కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ వెంకటస్వామి రామలింగారెడ్డి గోవిందు చంద్రారెడ్డి మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి నారాయణ స్వామన్న బూతు ఇంచార్జ్ నాగరాజు రవి లింగస్వామి మహేష్ రమణయ్య గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# రాజధాని కాంట్రాక్టు సంస్థలకు అడ్వాన్సులు

రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టు సంస్థలకు సీఆర్డీఏ మొబిలైజేషన్ అడ్వాన్సులు అందించింది. ఇప్పటి వరకు రూ.337.46 కోట్లు చెల్లించింది. దీంతో పనులు మరింతగా పరుగులు పెట్టనున్నాయి. రాజధాని పరిధిలో రూ.45వేల కోట్ల విలువైన పనులు దశల వారీగా ప్రారంభమవుతున్నాయి. ఎన్సీసీ లిమిటెడ్కు రూ.125.64 కోట్లు, బీఎసఆర్ ఇండియా లిమిటెడ్ (బీఎసఆర్ఐఎల్)కు రూ.71.42 కోట్లు, ఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఆర్వీఆర్)కు రూ.49.80 కోట్లు, మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.90.60 కోట్లు చొప్పున మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించారు.



# 51 శాతం ఫిట్ మెంట్ ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పిఆర్సి అమలు చేయాలి.



**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ డిమాండ్.**

**డి ఏ లు,జూలై 2023 నుండి అమలు కావలసిన పిఆర్సి ఇంకా పెండింగ్ లోనే.**

**ఆర్థికంగా ఎంతో నష్టపోతున్న ఉద్యోగ ఉపాధ్యాయులు.**

**ఉచితాలకు పెద్దపీట వేస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయులు కొట్లాడి తెచ్చుకున్న ఆర్థిక హక్కులను కాలురాస్తున్న ప్రభుత్వాలు.**

కేసముద్రం, జులై 10(పల్లె వెలుగు): జులై 2023 సంవత్సరం నుంచి అమలు చేయాల్సిన పిఆర్సిని 51 శాతం ఫిట్ మెంట్ తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహరాజుల నేత ృత్వంలో కేసముద్రం మండలం లోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ మాట్లాడుతూ డిఏలు, మెడికల్ రీయంబర్స్మెంట్, జిపిఎఫ్ ఉపసంహరణలతో పాటు 2023 జులై నుంచి అమలు కావల్సిన పి ఆర్ సి ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమని, తద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఇవ్వకూడని హామీలు ఇస్తూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ఉచితాల హామీలను నెరవేర్చడానికి నానా తంటాలు పడుతున్నారని, కానీ ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు హక్కుగా ఇవ్వాల్సిన డిఏలు, పిఆర్సీలు మొదలగు వాటిని



ఆమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఏరి కోరీ తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వీటిని అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, అంతేకాదు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, కస్తూరిబా గాంధీ, మోడల్ స్కూల్, కల్వల, తాళ్లపూసపల్లి ఉన్నత పాఠశాలలను, అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, మండల శాఖ ఉపాధ్యక్షులు ఆంజన్న, కొమ్ము రాజేందర్, కార్యదర్శులు బి విజయ్ చందర్, జీ.మోహనక ృష?, బబ్బులు సురేష్, పి రామారావు పాల్గొన్నారు.

# జాతీయ మత్స్య కృషి వలుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డిఎఫ్ఓ వీరన్న



కేసముద్రం, జులై 10(పల్లె వెలుగు: జాతీయ మత్స్య క ృషి వలుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 18 మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సోదరీమణులకు జిల్లా మత్స్య శాఖాధికారి భానోత్ వీరన్న శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కలక్టరేట్ లో జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో డిఎఫ్ఓ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డిఎఫ్ఓ వీరన్న మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు నిండుకుండలా ఉండి చెరువులలో చేపల అభివ ృద్ధి రోజురోజుకు పెరగడం వల్ల మత్స్యకారులు ఆర్థిక బాటలో నడుస్తున్నాయన్నారు. మత్స్య పరిశ్రమకు 202 సహకార సంఘాలు ఉన్నప్పటికీ వాటి విస్తీర?ం బట్టి చెరువులలో చేపల పెంపకం సజావుగా సాగుతూ వస్తుందని, మత్స్యకారులు చెరువులలో చేపలు వదలడమే కాకుండా వాటి పెంపకంలో కూడా మెలుకువలు తెలుసుకొని మత్స్య సంపదను పెంచాలన్నారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం అకాల వర్షంతో జిల్లాలోని 43 చెరువులు కుంటలు తెగిపోయి తీవ్రమైన బాధలో ఉన్న సొసైటీలకు తెలంగాణ ప్రభుత్వము ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. జిల్లాలో అకాల వర్షం వల్ల మత్స్యకారుల యొక్క పనిముట్లు కూడా వరదలల్లో కొట్టుకుపోయి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థిక సాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. మత్స్యకారుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా పథకాలను ప్రవేశపెట్టి వారికి సాయపడే విధంగా మత్స్యకారుల కొరకు వాహనాలు, చేపల వంటకాల కొరకు క్యాంటీన్లు, ఫిష్ ట్రావెల్స్, నూతన చెరువుల పునరుద్ధరణ తదితర పథకాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని మత్స్య మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు పెద్ది సైదులు ముదిరాజ్, అసిస్టెంట్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, మహబూబాబాద్ కేంద్రంలోని మత్స్య పరిశ్రమకు సహకార సంఘ ప్రధాన కార్యదర్శి పిల్లి దశరథం, డి ఎఫ్ సి ఎస్ ప్రమోటర్ లింగాల పిచ్చయ్య ముదిరాజ్, రాజోలు సొసైటీ అధ్యక్షులు బసనబోయిన వెంకన్న ముదిరాజ్, డి ఎఫ్ సి ఎస్ ప్రమోటార్ చిన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, ప్రమోటార్ పిల్లి నాగరాజు, ఉప్పరగూడెం సొసైటీ అధ్యక్షులు చేన్నబోయిన ఉపేందర్ ముదిరాజ్, పిల్లి వెంకటస్వామి, మత్స్య శాఖ అధికారులు యాకుబ్, విష?, సురేష్, వేణు, రాజు తదితర మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల పై సారధి కళాకారుల ప్రచారం





**ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ పథకాలపై సారధి కళాకారుల అవగాహన కళాజాత**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జులై 10 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలు అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కోఆర్డినేటర్ బోడ కిషన్ కళాబ ృందం కళాజాత నిర్వహించారు. గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, గ్రామీణాభివ ృద్ధి సంస్థ ములుగు జిల్లా పర్యవేక్షణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి, గ ృహ జ్యోతి, రైతు భరోసా, వడ్డీ లేని రుణాలు మహిళా ఉద్యోగి పథకాలపై మరియు వర్షాకాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కళాజాత నిర్వహించి తమ ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబ ృందం సభ్యులు ఎండి రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్ గోల్కొండ బుచ్చన్న అమ్మ పాట తిరుపతి బోడా కిషన్ కనకం రాజేందర్ రామంచ సురేష్ భాస్కర్ నరేష్ శోభ, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**ఈ బిల్లును క్యాబినెట్ లో పాస్ చేసినందుకు క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు-వంగ.రవి యాదవ్**



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 10: ఈరోజు క్యాబినెట్ మీటింగ్ లో భాగంగా బీసీ లకు ప్రత్యేక గుర్తింపును ఇస్తూ,క్యాబినెట్ సమావేశంలో 42% రిజర్వేషన్ ను కల్పిస్తూ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రివర్యులు-శ్రీ రేవంత్ రెడ్డి మరియు పంచాయితీరాజ్,గ్రామీణాభివ ృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు- ,దనసరి.అనసూయ(సీతక్క)కి మరియు క్యాబినెట్ మినిస్టర్స్ అందరికీ క ృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియచేసిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు-వంగ.రవి యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,బీసీ లకు ఇలాంటి గొప్ప అవకాశాలు ఇచ్చినందుకు గానూ,ఖచ్చితంగా చిత్తశుద్ధితో పనిచేస్తూ,ఎల్లవేళలా పార్టీకి మా వంతు క ృషి చేస్తామని,మాకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు మావంతు సహాయసహకారాలు అందజేస్తూ మా బీసీ కులాల ప్రజానీకం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ప్రజల పక్షాన కొట్లాడితే జైలు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**మంత్రి సీతక్క కనుసైగల్లో పోలీస్ యంత్రాంగం పనిచేస్తుంది**

**ఆదివాసి గిరిజన బిడ్డకు సీతక్కకు మంత్రి పదవి ఇస్తే ఆదివాసీలు అభివృద్ధి చెందినట్టేనా....**

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జులై 10 : భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కార్యకర్తలు గత సంవత్సరం ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించినందుకు ఈరోజు ములుగు జిల్లా కోర్టుకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు సిరికొండ బలరాం కోర్టుకు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మేనిఫెస్టోలో ఇచ్చిన గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజనుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి యుద్ధం చేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ప్రయత్నంలో పోలీస్ శాఖ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ప్రజల పక్షాన నిలబడినందుకు ఈరోజు కోర్టు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం ఎందుకు అని అన్నారు మీరు ఇచ్చిన డిక్లరేషన్ హామీలు నెరవేర్చడానికి మిమ్ములను అడిగినందుకు ఈరోజు కేసులు పెట్టి కోర్టులకుహాజరు పరుస్తున్నారు . ములుగు జిల్లాలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తే బిజెపి కార్యకర్తలపై కేసులు బనాయించే విధంగా స్థానిక మంత్రివర్యులు సీతక్క చేస్తున్నారని అన్నారు . పోలీస్ శాఖ కేసులు పెట్టాలన్న సెక్షన్లు పెట్టాలన్న సీతక్క అనుమతి లేనిది ఏ పని చేయరు. గతంలో ఇదే సీతక్క ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న సీఎంను ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించిన ఘనత నీది కాదా? ఈరోజు నీకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయమని బిజెపి కార్యకర్తలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారు ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకను ముస్తున్నదే తప్ప ప్రజలకు అభివ ృద్ధి చేద్దామని సోవి లేకుండా పోయింది. ఇంకా ఎన్ని రోజులు ఈ బీజేపీ నాయకుల గొంతులు నొక్కుతారో చూస్తాం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ వరకు మిమ్ములను నిద్రపోనియ్యమని హెచ్చరించారు. సీతక్కకు ఇప్పటివరకు ములుగు అసెంబ్లీ మొత్తం 50 శాతం వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు రాకుండా పదెకరాల ఉన్న భూసామీకి ఇద్దరమ్మా ఇళ్ళు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని అని అన్నారు ఇందిరమ్మ



ఇండ్లు అంటే ఒక కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకే మాత్రమే వస్తాయని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల రావని కాంగ్రెస్ నాయకులను చూస్తే అర్థమవుతుంది. ఇదే రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ సాక్షిగా గిరిజన అభివ ృద్ధి ధ్యేయంగా ఆదివాసులకు సంక్షేమానికి తోడ్పడతానని చెప్పిన రేవంత్ రెడ్డి ఈరోజు గద్దెక్కిన తర్వాత గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం ఎందుకు అని అన్నారు . ఆదివాసి బిడ్డ సీతక్కకు మంత్రి పదవి ఇస్తే గిరిజనులు అభివ ృద్ధి అయినట్టేనా సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజులలో బిజెపి ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను ములుగులో అడుగుపెట్టే పరిస్థితి ఉండదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల క ృష?కర్ రావు అడపా బిక్షపతి, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గాదం కుమారస్వామి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ జిల్లా నాయకులు గాడి చర్ల రాజశేఖర్ పెద్ది జగపతి కందకట్ల రమేష్ లొట్టపిట్ట అజిత్ మేరు క ృష?మూర్తి తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో మనిషికి నిజమైన గౌరవంఇచ్చేది చదువే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**తల్లికి వందనం విద్యార్థులకు వరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 10 : సమాజంలో నిజమైన గౌరవం ఇచ్చేది గొప్ప చదివేనని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డపట్టణంలోని వైపిపీఎం ఉన్నత పాఠశాలలో, పట్టణ%శీ%లో ఉన్న పడకండ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన చదువుల పండగ సందర్భంగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల చదువుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు వచ్చేలాగా చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మ ఒడి పడేదని, ఇప్పుడు తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ వస్తుందని తెలిపారు. పిల్లలు డ్రగ్స్ బారినపడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు.. ఏం చేస్తున్నారు అన్నది తల్లిదండ్రులు గమనించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆళ్లగడ్డలో ఎంతో మంది చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారని మీరందరూ కూడా మంచిగా చదువుకొని క్రీడల్లో కానీ ఏదైనా యాక్టివిటీస్ లో కానీ మీ అందరికీ ఇంట్రెస్ట్ గా ఉంటే ప్రతి ఒక్కరికి నేను సహాయపడతానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ తాలూకాలో ఇప్పటికే జాబ్ మేళా పెట్టి 500 మందికి ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందన్నారు. మంచిగా చదువుకొని మన రాష్ట్రంలోనే జాబ్ చేసుకునే లాగా చంద్రబాబు నాయుడు పరిశ్రమలు తీసుకొని వస్తున్నారని, పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం పాఠశాలల ఉపాధ్యాయ బ ృందం ఆమెను శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, ఎంఈఓ శోభా వివేకవతి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, వైపిపిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 9పల్లె వెలుగు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ ఆదేశాల మేరకు బుధవారం లోని యేసునాథపురం 157 బూత్ లో బూత్ కన్వీనర్ కె సుభాష్, కో కన్వీనర్ చింతల శేఖర్,ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పతకాలు అమలు చేస్తున్న విధానం పై ప్రజలకు వివరించారు. ఉదయం నుండి ప్రతి ఇంటికి వెళ్లి తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అందించడం జరిగిందని దీపం పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలను గుర్తించి వారికి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రామారావు సంజీవ రాయుడు నాని అశోక్ పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ లాగిన్ తెరిచేందుకు యత్నం



హైదరాబాద్‌లోని ఒక ప్రభుత్వ కార్యాలయంలో సైబర్ దాడికి ప్రయత్నించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న అభిలాష్ అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. బుధవారం అర్ధరాత్రి జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ లాగిన్ తెరిచేందుకు అతను ప్రయత్నించాడు. జోనల్ కమిషనర్‌కు ఓటీపీ రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటికే టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ల లాగిన్‌లు కూడా తెరిచినట్లు గుర్తించారు. విచారణ అనంతరం అభిలాష్‌ను జోనల్ కమిషనర్ సస్పెండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com